

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 12 ఫిబ్రవరి 2026 పేజీలు 10


# నాలా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: చంపాపేట డివిజన్ పరిధి ఉదయ్ నగర్ కాలనీ లో జరుగుతున్న నాల పనులను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో పరిసర కాలనీవాసులు ఇట్టి నాల పనులు సకాలంలో పూర్తి అయితే చుట్టుపక్కల కాలనీవాసులకు డ్రైన్స్ మరియు వరదనీటి సమస్యల నుంచి పూర్తి ఉపశమనం కలుగుతుంది అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికే మీ యొక్క చొరవతో ఎస్.ఎన్.డీ.పీ.పనులు దాదాపు 95% పూర్తి కావడం జరిగింది అని గుర్తు చేశారు.కావున మిగిలిన పనులు కూడా పూర్తి చేయాలని కోరారు.అలాగే ఇట్టి నాల విస్తరణ పనుల్లో భాగంగా ప్రతి ఒక్క ఇంటి యజమానులు స్వతహాగా ముందుకు వచ్చి తమ స్థలం ఇవ్వడం జరిగింది అని,కేవలం ఒక ప్రైవేటు వ్యక్తి వారికి ఉన్న స్థలంలో దాదాపు రెండున్నర ఫీట్ల స్థలం ఇస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని సుధీర్ రెడ్డి కి తెలపడం జరిగింది.వెంటనే అధికారులతో కలిసి అట్టి ఇంటి యజమానులతో సమావేశం నిర్వహించి మీరు కొంత స్థలం ఇస్తే చుట్టుప్రక్కల కాలనీవాసులకు ఎంతో మేలు చేసినవారు అవుతారు అని తెలిపారు.అట్టి నాల విస్తరణ పనుల్లో భాగంగా ద్వంసమైన కాంపౌండ్ వాల్ మళ్ళీ నూతనంగా కట్టిస్తామని వారికి హామీ ఇచ్చారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి నాల వెడల్పు పనుల్లో భాగంగా అధికారులు తమ రూల్స్ ప్రకారం పనులు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు.సకాలంలో పనులు పూర్తి చేసి కాలనీవాసులకు వరదనీటి సమస్యల నుంచి పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏ.సీ.పీ. ప్రతాప్,ఈ. ఈ. కార్తిక్, ఏ.ఈ.సురేష్,నాయకులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో

# డ్వాక్రా మహిళల ధర్నా



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలో డ్వాక్రా మహిళా సంఘాలు సోమవారం ధర్నాకు దిగాయి. తమకు కేటాయించిన షెడ్డు/షట్టర్‌ను క్యాంటీన్ నిర్వహణ కోసం ఇతరులకు అప్పగించారనే ఆరోపణలతో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. “మా షట్టర్ మా కే కావాలి” అంటూ నినాదాలు చేస్తూ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి అవకాశాలపై ఆందోళన ధర్నాలో పాల్గొన్న మహిళల ప్రకారం, సంబంధిత స్థలాన్ని స్వయం ఉపాధి కోసం ఉపయోగించుకునేలా గతంలో హామీలు ఇచ్చారని, అయితే తాజాగా తీసుకున్న కేటాయింపు నిర్ణయం తమ జీవనాధారాన్ని దెబ్బతీస్తోందని వారు పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు కోల్పోతామనే భయంతోనే నిరసనకు దిగాల్సి వచ్చిందని మహిళా సంఘాల ప్రతినిధులు తెలిపారు.అధికారుల నిర్ణయంపై అభ్యంతరం షెడ్డు క్యాంటీన్ కేటాయింపు ప్రక్రియలో పారదర్శకత లోపించిందని మహిళలు ఆరోపించారు. ముందస్తు సమాచారం లేకుండా తీసుకున్న నిర్ణయం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో చర్చలు జరిపే వరకు ధర్నా కొనసాగిస్తామని హెచ్చరించారు.స్థానికంగా ఉద్రిక్త వాతావరణం ధర్నా కారణంగా కొంతసేపు ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మహిళలను సమాధానపర్చేందుకు ప్రయత్నించినట్టు తెలిసింది. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు సమాచారం. స్పష్టత కోరుతున్న మహిళా సంఘాలు కేటాయింపు నిర్ణయంపై స్పష్టత ఇవ్వాలని, తమకు ఇచ్చిన హక్కులను రక్షించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# పారిశుద్ధ్య సిబ్బందితో మియాపూర్ సర్కిల్ డీసీ సమీక్ష సమావేశం




మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ అధ్యక్షతన బుధవారం పారిశుద్ధ్య విభాగం పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులు, కాలనీలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను డీసీ ఆదేశించారు. కాలనీలలో పారిశుధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, చెత్తను బయట వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంటి చెత్తను రోజువారీగా చెత్త ఆటోలకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని డీసీ శశిరేఖ తెలిపారు.సర్కిల్ పరిధిలోని అన్నపూర్ణ క్యాంటిన్లు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. చెత్త సేకరణ ఆటోలు ఇంట్లో నుంచి వాణిజ్య సముదాయాల నుంచి చెత్తను సమయానికి సేకరిస్తున్నాయి లేదా అన్నది ప్రతిరోజు తనిఖీలు చేయాలని స్పష్టం చేశారు.ప్రతి షాప్, అపార్ట్మెంట్, స్ట్రీట్ వెండర్స్, కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు మొదలైన వారు తప్పనిసరిగా రెండు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకోవాలని, తడి–పొడి చెత్తను వేరు చేసి చెత్త ఆటోలకు అందించేలా చూడాలని సూచించారు. రోడ్లపై చెత్త వేస్తున్న వారిని గుర్తించి జిహెచ్ఎంసీ యాప్ ద్వారా పెనాల్టీ చలాన్లు జారీ చేసి కట్టడి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సర్కిల్ పారిశుధ్య అధికారి వంశీధర్ డీఈ నిఖిల్,ఏఈ శ్రీనివాస్,ఎస్ ఎస్, ఎస్ ఆర్ పిలు,ఎస్ ఎఫ్ ఏ లు, రాంకీ సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లింలలో రాజకీయ, విద్యా, సామాజిక చైతన్యం రావాలి

● జానో జాగో సంఘం నేత సయ్యద్ నిసార్ అహ్మద్ ● సంఘం గ్యాధరింగ్ కమిటీ కన్వీనర్ గా మొహమ్మద్ ఖాసీం ● కో-కన్వీనర్గా మొహమ్మద్ సుభాన్ అలీ


చార్మినార్, మేజర్ న్యూస్: ముస్లింలలో రాజకీయ, విద్యా, సామాజిక పరమైన చైతన్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ పేర్కొన్నారు. ఆ దిశగా తమ సంఘం పనిచేస్తోందని, ఇందుకు ప్రతి ఒక్క జానో జాగో సంఘం నేత, కార్యకర్త సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ముస్లింలలో రాజకీయ చైతన్యం నింపేందుకు రాజకీయ ఇజ్తేమాలను త్వరలోనే నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలతో మమేకం కావడం ద్వారా రాజకీయాలను ముస్లింలు ప్రభావితం చేసేలా తమ సంఘం పనిచేస్తుందన్నారు. జానో జాగో (ముస్లింల అభివృద్ధి వేదిక) సంఘం గ్యాధరింగ్ కమిటీ కన్వీనర్ గా మొహమ్మద్ ఖాసీం, కో-కన్వీనర్ గా మొహమ్మద్ సుభాన్ అలీ నియమితులయ్యారు. ఈ మేరకు జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ నియమక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జానో జాగో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మొహమ్మద్ హుస్సేన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుల్లు మౌలానా తంజీలూర్ రహమాన్ నోమాని, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాలలో జానో జాగో సంఘం అభివృద్ధికి



పాటుపడాలని గ్యాధరింగ్ కమిటీ కన్వీనర్ కో-కన్వీనర్ గా ఎంపికైనా ఖాసీం, సుభాన్ అలీలకు సయ్యద్ నిసార్ అహ్మద్ సూచించారు. తమపై పెట్టిన నమ్మకాన్ని ఓ బాధ్యతగా స్వీకరించి రెండు తెలుగు రాష్ట్రాలలో బలమైన నేతలు జానో జాగో సంఘంలో చేరేలా చేస్తామని ఈ సందర్భంగా మొహమ్మద్ ఖాసీం, మొహమ్మద్ సుభాన్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జానో జాగో సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ యూసూఫ్ నేతలు మొహమ్మద్ గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యమే సమాజానికి చైతన్య స్ఫూర్తి : వి.జగదీశ్వర్ గౌడ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సాహిత్యమే సమాజ చైతన్య స్ఫూర్తిని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు . శేరిలింగంపల్లి రచయితల సంఘం ఆధ్వర్యంలో చందానగర్ లోని సరస్వతి విద్యా మందిర్ లో శేరసం ద్వితీయ వార్షికోత్సవం, కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర గనుల శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి డి రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ హాజరై ప్రసంగించారు.. సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో కవుల పాత్ర కీలకమైనదని అన్నారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీతలు విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డి, రావూరి భరద్వాజ్ వంటి ప్రముఖులు నేటి కవులకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ఆస్తులు కూడబెట్టినా రాని మానసిక ప్రశాంతత మంచి సాహిత్య గ్రంథ పటనం ద్వారా సిద్దిస్తుందన్నారు. తెలియని సంగతులను అక్షరం నేర్పిస్తుందని ఆయన తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కవులు ,కళాకారులను ఒక వేదికపైకి తీసుకువచ్చి తెలుగు భాషా, సాహిత్యాల మనుగడకు కృషి చేస్తున్న శేరిలింగంపల్లి రచయితల సంఘం నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు . అనంతరం రాష్ట్ర గనుల శాఖ విశ్రాంత డైరెక్టర్ వీడి రాజగోపాల్ ,ప్రముఖ కవి, విమర్శకులు గంటా మనోహర్ రెడ్డి ,రామకృష్ణ చంద్రమౌళి ,అంజని కుమారి,టి రామస్వామి యాదవ్ లు మాట్లాడారు.. మనిషిని కదిలించేది ,నడిపించేది కవిత్వమేనని అన్నారు. కవులు అనాధికార శాసనకర్తలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇస్లామిక్ సాహితీ వేదిక అబ్దుల్ రషీద్ సంకలన కర్తగా ప్రచురించిన కవితా సంకలనాన్ని ఆవిష్కరించారు. ఈ సభా కార్యక్రమానికి శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు మోటూరి నారాయణ రావు సమన్వయ కర్తగా వ్యవహరించగా శేరసం ఉపాధ్యక్షులు జేవీ కుమార్ చేపూరి, ప్రధాన కార్యదర్శి రవీందర్ బాబు అరవా, , భీమా శ్రీనివాస రావు, విశ్వనాథరెడ్డి,చంద్రశేఖర్ రావులు కవి సమ్మేళనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సునీతా రెడ్డి, ప్రీతం, కట్ల చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, శేరసం కవులు డాక్టర్ రమ్య స్వరూప్,కొలచన విజయ భారతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి జాతర గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాజులరామారం డివిజన్ మెట్కాని గూడ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈనెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న జాతరకు సంబంధించిన గోడపత్రికను బుధవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతులమీదుగా ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా జాతరను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో వీధి దీపాలతో పాటు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేని ఆలయ కమిటీ సభ్యులు కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పరుష శ్రీనివాస్ యాదవ్, కమిటీ సభ్యులు పాండు యాదవ్, మల్లేష్ యాదవ్, బాలరాజు యాదవ్, గోపాల్ యాదవ్, యాదగిరి యాదవ్, పి.సత్యనారాయణ యాదవ్, పి.నాగేష్ యాదవ్, పి.ఆంజనేయులు యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్--1లో సూరజ్ కుటుంబం నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఇంటిలో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, నాయకులు తల్లారి సాయి ముదిరాజ్, హరి నారాయణ, స్థానిక నాయకులు ప్రకాష్, యువకులు సాయి, మొల్ల శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఇరుముడి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



గాజులరామారం మేజర్ న్యూస్ : 125 గాజులరామారం డివిజన్ నల్లగుట్టపై గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) దేవాలయంలో శివ గురుస్వామి, ఆలయ ధర్మకర్త దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఇరుముడి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలధారణ అంటేనే అత్యంత కఠినమని, ఈ దీక్షతో స్వామివారిని 41 రోజుల పాటు శివస్వాములతో పాటు భక్తులందరిపై ఆ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కరుణాకటాక్షాలు సంపూర్ణంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు పెంటయ్య, యాది లాల్, సురేష్ రెడ్డి, లవీర్ రెడ్డబోయిన, క్రిష్ణా రెడ్డి, యాదమ్మ, రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, నాయకులు ఫిరోజ్, ప్రవీణ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికను సందర్శించిన తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ మాల సంఘం స్మశాన వాటికను తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్థానిక నేతలతో కలిసి సందర్శించి సమస్యలను పరిశీలించారు.సీసీ రోడ్డు, ప్రహరీ గోడ, బోర్వెల్ మరమ్మతులు, స్నానపు గదులు, బర్నింగ్ పాయింట్, లైటింగ్, మెయిన్ గేట్ వంటి మౌలిక వసతులు అత్యవసరమని స్థానికులు వివరించారు.స్మశాన వాటిక అభివృద్ధికి తక్షణమే నిధులు కేటాయించి అవసరమైన పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నిఖిల్, సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, కిషోర్, అరుణ్ గౌడ్, సుమన్, వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# డీకోన్ మాడ్యులర్ ఫ్యాక్టరీ ఇంటీరియర్ డిజైన్ స్టూడియో

## ప్రారంభించిన తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్లోని నార్నె ఎస్టేట్స్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన డీకోన్ మాడ్యులర్ ఫ్యాక్టరీ ఇంటీరియర్ డిజైన్ స్టూడియోను తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలపై మాత్రమే ఆధారపడకుండా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. స్వయం ఉపాధి ద్వారా మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు.డీకోన్ మాడ్యులర్ ఫ్యాక్టరీ ద్వారా పది మంది యువతకు ఉపాధి కల్పించడం అభినందనీయం అని పేర్కొంటూ, సంస్థ నిర్వాహకులను రాగం నాగేందర్ యాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు రోషిని, అనూప్ మిశ్రా, కయితీ కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గీతం హ్యూమానిటీస్ డీన్‌గా డాక్టర్ రతిన్ రాయ్

## హృదయపూర్వకంగా స్వాగతించిన గీతం నాయకత్వం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి :గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జి.ఎస్.హెచ్.ఎస్.) డీన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ రతిన్ రాయ్ నియమితులయ్యారు. గీతం అనుబంధ కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి.)లో విశిష్ట ఫెలోగా కూడా సేవలందిస్తున్న ఆయన, ప్రపంచ వ్యాప్తంగా గౌరవనీయమైన పబ్లిక్ పాలసీ పండితుడిగా పేరుగాంచారు. డాక్టర్ రాయ్ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్‌లో పీహెచ్.డీ., ఎం.ఫిల్. పట్టాలు పొందారు. ప్రస్తుతం లండన్‌లోని ఓవర్సీస్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఓడీఐ గ్లోబల్)లో విజిటింగ్ సీనియర్ ఫెలోగా ఉన్నారు. ఆయన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ (ఎన్.ఐ.పి.ఎఫ్.పి.) డైరెక్టర్, సీఈఓగా, అలాగే బ్రెజిల్‌లోని యు.ఎన్.డి.పి. అంతర్జాతీయ పాలసీ సెంటర్ ఫర్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ (ఐ.పి.సి--ఐ.జి.) డైరెక్టర్‌గా కీలక బాధ్యతలు నిర్వహించారు. అదనంగా, ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమంలో పలు సీనియర్ సలహాదారు పదవుల్లో పనిచేశారు. భారతదేశ 13వ ఆర్థిక కమిషన్‌కు ఆర్థిక సలహాదారుగా, భారత ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి సభ్యుడిగా జాతీయ విధాన రూపకల్పనలో విశేషంగా దోహదపడ్డారు. డాక్టర్ రతిన్ రాయ్ నియామకం జి.ఎస్.హెచ్.ఎస్.కు ఒక కీలక మైలురాయిగా గీతం వర్గాలు పేర్కొన్నాయి. ఆయన మేధో నాయకత్వం, విధాన అనుభవం, అంతర్జాతీయ దృష్టికోణం విద్యా-పరిశోధన రంగాల్లో సంస్థాగత వృద్ధిని మరింత బలోపేతం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా గీతం నాయకత్వం ఆయనను హృదయపూర్వకంగా స్వాగతించింది

# రాజ్యాంగాన్ని ఖూనీ చేశారు.. పదవుల కోసం ప్రజలను మోసం చేశారు

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాక్షిగా ఫిరాయింపు దారులపై శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం





చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ టికెట్‌పై గెలిచి అనంతరం పార్టీ మారిన కొంతమంది కార్పొరేటర్ల వైఖరిని తీవ్రంగా ఖండించారు.నేటితో కార్పొరేటర్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా, రాజ్యాంగ స్ఫూర్తిని అవమానించిన ఫిరాయింపు దారులను రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతో శిక్షించాలని బీఆర్ఎస్ నేతలు పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచి, రెండేళ్లు పదవిని అనుభవించిన అనంతరం అధికారం మారగానే నైతిక విలువలు పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం)ను గౌరవించకుండా, పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. స్వలాభం కోసమే ఈ మార్పులు జరిగాయని విమర్శించారు. పదవీకాలం ముగిసింది. రాజ్యాంగబద్ధంగా ఎన్నికై, రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తించే వారిని రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు.అవకాశవాద రాజకీయాలకు పాల్పడిన వారిని, పార్టీ కష్టకాలంలో వదిలి వెళ్లిన వారిని మళ్లీ డివిజన్లలో అడుగుపెట్టనివ్వొద్దని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఓటు అనే ఆయుధంతో వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.

# దివాలా కోరు రాజకీయాలు మానండి

## ప్రజా సంక్షేమం కోసం పని చేయండి


## కాంగ్రెస్ కార్పొరేటర్ల వ్యాఖ్యలకు బిఆర్ఎస్ నాయకుల ఖండన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు 10 నెలల కిందట చేసిన పనులు ప్రారంభించుకోవడం, మంజూరు కాని పనులకు కూడా శిలాఫలకలపై బొమ్మ వేసుకొని మంత్రి చేత బలవంతంగా ప్రారంభోత్సవాలు చేయించడం ముగ్గురు కార్పొరేటర్ల చిల్లర రాజకీయాలకు నిదర్శనమని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. గతంలో సుధీర్‌రెడ్డి అధికారులచే పలు దఫాలుగా అభివృద్ధి విషయంలో చర్చించి నిధులు మంజూరు చేయిస్తే మళ్లీ ఇపుడు మధు యాష్కి తమదిగా తామే ఇపుడు మంజూరు చేస్తున్నాం అని ప్రకటించుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బుధవారం వనస్థలిపురం డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలు డివిజన్ల బిఆర్ఎస్ అధ్యక్షులు, నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్పొరేటర్లు ఇటువంటి చిల్లర రాజకీయాలు ప్రజల మనసులను గెలవలేవని, ఒకవేళ నిజమైన అభివృద్దే లక్ష్యమైతే ఇతరుల పనులను తమదిగా చెప్పుకోకుండా నిజాయితీగా ముందుకు రావాలన్నారు. ప్రజలకు అవసరమైనది చిల్లర రాజకీయాలు కాదు – చిత్తశుద్ధితో చేసిన అభివృద్ధి మాత్రమే అన్నారు. గత ఎన్నికల్లో మధు యాష్కి గౌడ్ మూడో స్థానానికి దిగజారడానికి ఈ కార్పొరేటర్లే నని గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త బిచ్చగాడు పొద్దు ఎరగడు అన్నట్లు కాంగ్రెస్ కార్పొరేటర్ల వ్యవహారం ఉందని వారు ఎద్దేవా చేశారు. మీకు దమ్ము, ధైర్యం, కృషి ఉంటే హస్తినాపురం సర్కిల్ వద్ద నూతన ఫ్లై ఓవర్ మంజూరు చేసి చూపాలని అపుడు మీ నైపుణ్యం ఏంటో తెలుస్తుందన్నారు. ఇకనైనా కాంగ్రెస్ కార్పొరేటర్‌లు, మదు యాష్కి గౌడ్ దివాలాకోరు రాజకీయాలు మాని ప్రజల అభివృద్ధి కోసం పని చేయాలని ఈ సందర్భంగా బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఆందోజు సత్యంచారి, లింగోజిగూడ డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, సీనియర్ ఉద్యమ నాయకులు మధుగౌడ్‌లు సూచించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు ఆనంద్‌రాజ్, గడల రాజునాయిూ, కొంకిమల్ల కిషోర్ పాల్గొన్నారు.

# నేడే భారత్ బంద్

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనండి : సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి పారిశ్రామిక ప్రాంతంలో నేడు జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పారిశ్రామిక ప్రాంతా సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాల పంపిణీ, నిరసన కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఎలక్ట్రిసిటీ ఉద్యోగులతో సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ బాచుపల్లి పారిశ్రామిక ప్రాంతంలో సమ్మె జయప్రదం కావాలని కోరారు. ముఖ్యంగా విద్యుత్ సవరణ బిల్లు 2023 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ అమలతో సంఘటిత, అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలు చితికిపోతాయన్నారు. కార్పొరేట్లు లాభాలు పోగేసుకునే విధంగా మార్గం సుగమం అవుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నేతృత్వంలోని కార్మిక చట్టాలను నియంతృత్వంగా దౌర్జన్యపూరితంగా కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుని కార్మికులకు నష్టం కలిగించే విధంగా పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా మార్చేసిందన్నారు. లేబర్ కోడ్స్ అమలుతో కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సంఘటితమయ్యే హక్కు, నిరసనలు, సమ్మె చేసే హక్కుల మీద కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందన్నారు. కనీస వేతనాలు అమలు, పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా విచ్చలవిడిగా కాంట్రాక్ట్ కార్మికులను నియమించుకునే విధంగా చట్టం చేసినట్లయ్యిందన్నారు. పనిగంటలు 8 గంటలకు బదులుగా 10 గంటల నుంచి 12 గంటలు చేయించుకునే అవకాశాన్ని యాజమాన్యాలకు కల్పించారన్నారు. పెట్టుబడిదారులు కార్పొరేట్ యజమానులు కార్మికుల శ్రమని, దేశ సంపదను దోచుకునేందుకు కార్మికులను బానిసత్వంలోకి నెట్టేందుకే ఈ లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. నేడు జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి లేబర్ కోడ్స్ రద్దు చేసే విధంగా, విద్యుత్ సవరణ బిల్లు 2023 రద్దు చేసే విధంగా, ఉపాధి హామీ పథకాన్ని పథకాన్ని పునరుద్ధరించే విధంగా అందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నాయకులు కార్యకర్తలు కృప సాగర్, పవన్, రోహన్, రాజు, కళ్యాణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

NOTICE
**IN THE COURT OF THF PRINCIPAL JUNIOR CIVIL JUDGE: R.R. DISTRICT AT: RAJENDRANAGAR**
O.S. No. 59 OF 2026
Between:
Talari Om Prakash & 3 Others ...PLAINTIFFS
And
1. Tahsildar, Gandipet Mandal, Ranga Reddy District.
2. Whom so ever it may concerned
...DEFENDANTS
To,
Whom so ever it may concerned
...Defendant No. 2
Please take notice that our clients (1) Talari Om Prakash, S/o. Late. Talari Jangaiah, (2). Talari Chandra Shekar, S/o. Late. Talari Jangaiah (3) Smt. Tegulla Lalitha @Talari Lalitha, W/o. Tegulla Ashok Kumar, D/o. Late. Talari Jangaiah and (4) Smt. Talari Sunitha, D/o. Late. Talari Jangaiah have filed the above suit vide OS No. 59/2026 on the file of the Hon'ble Principal Junior Civil Judge, R.R. District at Rajendra Nagar against (1) Tahsildar, Gandipet Mandal, Ranga Reddy District and (2) Whom so ever it may concerned seeking relief to pass a Judgement and Decree to declare them as successors and legal heirs of the deceased Late. Talari Jangaiah who died on 17-03-2025 and the same is posted to 03-03-2026 for appearance. If any person or persons have any claim or objection in declaring the Plaintiffs as successors and legal heirs of Late. Talari Jangaiah, they should file their respective objections any in the above case on 03-03-2026. In spite of this Notification/Publication, if you fail to attend before the above mentioned Hon'ble Court on 03-03-2026 at 10:30 A.M., the Hon'ble Court will be pleased to pass an appropriate order against you as per the material available on record.
//BY ORDER OF THE COURT//
**KANTEM NANDAIAH,** Advocate
Shop Nos. 6 & 7 of H. No. 1-8-522/36
Ground Floor, S. V's Papaiah Estate,
Metro Rail Pillar No. 1117, Chikkadpally,
Hyderabad - 500020. Cell: 9347219248

**IN THE COURT OF HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE R.R DISTRICT AT: L.B NAGAR**
O.S.NO. 75 OF 2026
Between:
1. Manyam Jangasmma ,W/o Late Manyam Jeevan Kumar, Aged About: 54 Years, Occ: Housewife 2. Manyam Maheshwari, D/o: Late Manyam Jeevan Kumar Age: 36 Yrs, Occ: Housewife 3. Manyam Madhu Kumar . S/o: Late Manyam Jeevan Kumar Age: 34 Years , Occ: Private Employee 4. Manyam Manojkumar , S/o: Late Manyam Jeevan Kumar Age: 31 Yrs, Occ: Private Employee All are R/O H.No: 8-46/280, MCH Colony Near Shakunthala High School, Kothapet R.R, T.G - 500060
....PLAINTIFFS
AND
1. The Tahsildar, Sarrornagar , R.R District
2. All Concerned .DEFENDANTS
NOTICE TO DEFENDANT NO.2
It is hereby informed to the Defendant No.2 that, Plaintiffs has the suit for deceleration of Plaintiffs as the legal heirs of the late Manyam Jeevan Kumar against Defendant No 2 on the file Hon'ble Principal Junior civil judge, Ranga Reddy district, at Hayath nagar to declare Plaintiffs as the legal heirs of the Deceased Manyam Jeevan Kumar
The Hon'ble had directed to file paper publication in daily Surya newspapers. If any Defendant No.2 or any persons in the above matter are hereby informed that, they would appear in the court at 10.30 A.M on 02/03/2026 in the above court either through Counsel or party-in-person, otherwise the Hon'ble court will decide the case on merits.
(BY ORDER OF THE COURT)
**P.BOSU BABU, P.KUMARI K.PRANANK,**
Advocates,
Office: Plot No.16, High Court
Colony,Vanasthalipuram, Hyderabad,
Mobile No.9948151860

# చందాబాగ్ కమిటీ హాల్‌లో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయవద్దు

## కాలనీ ప్రజల ఆందోళన, బీఆర్ఎస్ నాయకుల మద్దతు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి చందాబాగ్ కాలనీలోని కమిటీ హాల్‌లో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయవద్దని కాలనీ వాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం డీసీ, డీపీఓ ఎంక్వైరీకి ఇక్కడికి రాగా, ఈ ప్రతిపాదనకు వ్యతిరేకంగా కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కమిటీ హాల్ వద్ద బైఠాయించి తమ నిరసనను వెలిబు చ్చారు. వీరి నిరసనకు బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ సీనియర్ నాయకులు భాగ్యనంద రావు, ఉస్మాన్, అమీనుద్దీన్, వంశీ ముది రాజ్,మారుతీ ప్రసాద్,శ్రీను, కిరణ్, దినేష్, నవాబ్, మహేష్, సాయి, ఇబ్రహీం, అరవింద్ గౌడ్ తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. ఇక్కడున్న కమిటీ హాల్‌లో గత 60 సంవత్సరాలుగా సీతారామ పంచలోహ విగ్రహాల పూజలు నిర్వహిస్తూ వస్తున్నామని, అలాగే వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఇదే ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. దీని వల్ల ఈ కమిటీ హాల్‌లో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయడం మాకు ఇష్టం లేదని కాలనీవాసులు ఖరాఖండిగా తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా బస్తివాసుల నుండి సంతకాలు సేకరించి, అనంతరం కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో చందా బాగ్ కాలనీ అధ్యక్షుడు మద్దూరి దుర్గేష్, యం. సత్యనారాయణ, వంశీ ముదిరాజ్, జె. జంగ య్య,బి.స్వామి,బి. రాజేందర్,కిరణ్, సురేష్, మదన్, అనిల్, సంజీవ్, శ్యామ్, సత్తయ్య పాల్గొన్నారు.



# కార్పొరేటర్ బరిలో బోడపల్లి భాస్కర్ : బీజేపీ అవకాశం ఇవ్వాలని యువకుల విజ్ఞప్తి



ఎర్రగడ్డ..మేజర్‌న్యూస్..గత 12 యేండ్లుగా రాజకీయాల్లో ఉంటు బీఆర్ఎస్ పార్టీ బోరబండ డివిజన్ యూత్ విభాగం ప్రధాన కార్యదర్శిగా అలాగే 2 సంవత్సరాలనుండి బీజేపి పార్టీ డివిజన్ ఉపాధ్యక్ష్యులుగా ప్రజా సేవకు నిరంతరం కృషి చేస్తున్న బోడపల్లి భాస్కర్‌కు రానున్న ఎన్నికల్లో బోరబండ డివిజన్ కార్పొరేటర్‌గా అవకాశం కల్పించాలని స్థానిక యువకులు బీజేపీ పార్టీ రాష్ట్ర న్యాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు బుదవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు చెందాల్సిన సంక్షేమ పథకాలను వారికి చేరే విధంగా ఎల్లప్పుడు తపించే భాస్కర్ రాజకీయాల ద్వారానే కాకుండా నగర లింగాయత్ సంఘం కమిటీ సభ్యునిగా ఆయన సమాజానికి సైతం సేవలు అంధిస్తున్న భాస్కర్ లాంటి వ్యక్తి నాయకునిగా ఉంటే డివిజన్ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ పార్టీకి నేను అందిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ నాయకులు నాకు ఒక్క అవకాశం కల్పించాలని ఆశిస్తున్నాను. లింగాయత్ కుటుంబాలతో పాటు స్థానిక యువత సహాకారంతో బోరబండ డివిజన్ బీజేపీ పార్టీ కైవసం చేసుకుటుందని భాస్కర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# అభినందన!!

ముసీరాబాద్ మేజర్ న్యూస్ :బండారు దత్తాత్రేయ మాజీ గవర్నర్ భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన సుంకరి మల్లేశం కి హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు. సుంకరి మల్లేశం భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా బండారు దత్తాత్రేయ ని రాంనగర్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మల్లేశం తన వృత్తి జీవితాన్ని ఐడీపీఎల్ లో ప్రారంబి ంచి, అక్కడి కార్మికుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేశారని, అనంతరం వివిధ హోదాల్లో పనిచేస్తూ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందిస్తూ కార్మికోద్యమాన్ని బలోపేతం చేశారని దత్తాత్రేయ గారు వారి సేవలను కొనియాడారు.తాను కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో, మల్లేశం సామర్థ్యాన్ని గుర్తించి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యుడిగా నియమించానని, ఆ బాధ్యతను వారు సమర్థవంతంగా నిర్వర్తించారని, వారి నాయకత్వంలో మరింత బలపడాలని ఆకాంక్షిస్తు న్నానని, వారికి విజయవంతమైన పదవీకాలం కలగాలని హృదయపూ ర్వకంగా కోరుకుంటున్నట్లు బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

# క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : విజనరీ అచీవర్స్ అవార్డ్స్(విఎఎ), వైశ్య అచీవర్స్ అవార్డ్స బృందం గతంలో సంస్థ ఫౌండింగ్ డైరెక్టర్లలో ఒకరిగా ఉన్న రాజు మాదిపడిగె నుండి విడిపోయినట్లు బుధవారం అధికారికంగా ప్రకటించింది. ఈ సంస్థకు సంబంధించిన పేరు, లోగో, మేధో సంపత్తి(ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ), విజనరీ అచీవర్స్ అలయన్స్, అన్ని రకాల హక్కులు, కార్యకలాపాలు ఇప్పుడు పూర్తిగా ఈ క్రింది పది మంది డైరెక్టర్ల పరిధిలోకి వస్తాయని తెలిపారు. నరేష్ మేడ, డాక్టర్ నీలిమ, డాక్టర్ కళ్యాణి గుడుగుంట్ల, శివకుమార్ పబ్బిశెట్టి, సునీల్ మఠం శెట్టి, ఆనంద్ వుప్పుగండ్ల, సంతోష్ చేగు, డాక్టర్ జగన్నాథ్ జైనా, సతీష్ ఎల్గో, అనూప్ కుమార్ యమ ఈ పది మంది డైరెక్టర్లే విఎఎ పూర్తి పాలకమండలి, యాజమాన్యమని సంస్థ అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. సంస్థకు సంబంధించిన లోగోలను అనుమతి లేకుండా వాడటం తీవ్రమైన నేరమని, అలా చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ పాలకమండలి కంటే పైన చైర్మన్ లేదా ఇతర ఉన్నత అధికారులు ఎవరూ లేరని, సంస్థకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఈ పాలకమండలి సభ్యులు సమష్టిగా తీసుకుంటారని వివరించింది. గతంలో లేదా భవిష్యత్తులో రాజు మాదిపడిగె విఎఎ పేరుతో చేపట్టిన ఎలాంటి లావాదేవీలు లేదా ఒప్పందాలతో ప్రస్తుత యాజమాన్యానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ప్రజలకు, భాగస్వాములకు స్పష్టత ఇవ్వడానికి, సంస్థ పారదర్శకత కోసం బుధవారం ప్రకటన విడుదల చేశారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

## కార్మికులకు ప్రజా సంఘాల నాయకులు సాయి శేషగిరి రావు విజ్ఞప్తి




రహ్మత్‌నగర్..మేజర్ న్యూస్.. ఆర్టీసీ కళ్యాణమండపం నుండి ఇందిరాపార్క్ వరకు నేడు నిర్వహించనున్న కార్మిక ర్యాలీలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజా సంఘం నేత టీ.సాయి శేషగిరి రావు పారిశుద్య కార్మికులను కోరారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నేడు నగరంలో నిర్వహించ తలపెట్టిన కార్మికుల ప్రదర్శనను పురస్కరించుకొని రహ్మత్‌నగర్ డివిజన్ హెచ్‌ఎఫ్‌నగర్ తదితర బస్తీలలో శేషగిరి రావు బుదవారం పర్యటిస్తు పారిశుద్య కార్మికులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల్లో ఉన్న కార్మికుల సంక్షేమం కోసం పోరాటం చేయడానికి ప్రతీ కార్మిక సంఘం ముందుకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకరిస్తు నేటి వరకు ఎన్నో పోరాటాలు చేశాం కాని ఫలితం శూణ్యం ఇందులో భాగంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడంతో పాటు అన్ని సంఘాలు పాలుపంచుకుంటున్నాయి. జీహెచ్ఎంసీ శాఖ అధికారులకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌ల ద్వార కార్మిక లోకం ఎంతో నష్ట పోతుంది. మనమందరం సమిష్టిగా పోరాటం చేసి ఈ కోడ్ల విధానం అమలు ప్రయత్నాన్ని అడుకోవాల్సిన అవసరముందని పేర్కొంటు కార్మికుల ర్యాలీలో అధిక సంఖ్యలో పారిశుద్య కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో నగేష్ రామస్వామి, దిలిప్, పెద్ద కుర్మయ్య, సికిందర్, తులసి బాయి, లక్ష్మమ్మ, సీత, రాణి, భాగ్యమ్మ, బాలయ్య, శివ, ఉప్పలయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బంద్‌లో ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్ల శక్తి చాటాలి

## తెలంగాణ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు బైరగోని రాజు గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ల జీవన ఉపాధిని దెబ్బతీస్తుందని తెలంగాణ మోటార్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు బైరగోని రాజు గౌడ్ మండిపడ్డారు. ప్రధానంగా ఓలా, ఊబర్ లాంటి కార్పొరేట్ కంపెనీలు విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడుతున్న వారిపై చెర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. హిమాయత్ నగర్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో బైరగోని రాజు గౌడ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉదాసీనత వల్ల హైదరాబాద్ మహానగరంలో కార్పొరేట్ కంపెనీలు క్యాబ్ డ్రైవర్ల పొట్టకొడుతున్నాయని అన్నారు. అందుకే నేడు జరిగే భారత్ బంద్ లో పాల్గొని తమ నిరసన తెలుపాలని నిర్ణయించి, బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. బంద్ సందర్భంగా హైదరాబాద్, బాగ్ లింగం పల్లి నుండి ఇందిరా పార్క్ వరకు కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించే నిరసన ప్రదర్శనలో ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ల పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ బైరగోని రాజు గౌడ్ కోరారు.

# విజేతల ప్రకటన

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ‘భూపతి చంద్ర’ స్మారక కథానికల పోటీ – 2026 పురస్కారాల ప్రదానోత్సవ సభ ఈ నెల 19న గురువారం సాయంత్రం ఐదు గంటలకు డా. దేవులపల్లి రామానుజరావు కళా మందిరం, తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్, ఆబిడ్స్, హైదరాబాదు నందు నిర్వ హిస్తున్నామని అధ్యక్షులు ఎమ్.ఎల్. కాంతారావు తెలియజేశారు. ఈ సందర్భంగా విజేతల వివరాలను ప్రకటించారు.ప్రథమ బహుమతి శ్రీ సుంకోజి దేవేంద్రాచారి (అంతర్ధానం) ద్వితీయ బహుమతి పొత్తూరి సీతారామరాజు (పులి నెత్తుటి ముగ్గు) తృతీయ బహుమతి పుప్పాల కృష్ణమూర్తి (కన్నీట వసంతం)ప్రోత్సాహక బహుమతులు డాక్టర్ ఎం. సుగుణ రావు (ఒక కొడుకు తీర్పు) చొక్కర తాతారావు (ఇచ్చోటనే కద) మొయిద శ్రీనివాసరావు (అంబటి తట్ట) ఉయ్యూరు అనసూయ (రెండో కోణం) మధుసూదన రావు (కర్టెన్) కథానికలకు అందించనున్నామని అన్నారు.

### న్యాయవాది వృత్తి గౌరవం, బాధ్యతలను ప్రతిబింబించిన కవిత

కూకట్ పల్లి మేజర్ న్యూస్: న్యాయవాది వృత్తిలోని నైతిక విలువలు, వృత్తి బాధ్యతలు, కోర్టు వాతావరణంలోని సంఘర్షణలను ప్రతిబింబిస్తూ హైకోర్టు అడ్వకేట్ కొండూరి కోటిబాబు రచించిన “న్యాయవాది” కవిత సాహిత్యాభి మా నుల ప్రశంసలు అందుకుంటోంది.ఈ కవితలో న్యాయస్థానాన్ని న్యాయదే వత సాక్షిగా చిత్రిస్తూ, నిందితుడు--బాధితుడు మధ్య న్యాయం కోసం జరిగే వాదో పవాదాల గంభీరతను కవి భావోద్వేగంగా ఆవిష్కరించారు. న్యాయవాది వృత్తి లో సామాజిక బాధ్యత, కుటుంబ భారం, విలువలు--విచక్షణల మధ్య నెల కొనే అంతర్మథనాన్ని కవిత స్పష్టంగా ప్రతిబింబిస్తోంది.కేసు నెగ్గుదల పట్ల న్యాయవాదుల కట్టుబాటు, ట్రయల్ రూమ్‌లోని తర్జనభర్జనలు, వ్యూహాత్మక వా దనలు, బార్ రూమ్ సహోదరత్వం వంటి అంశాలను కవి సజీవంగా చిత్రిం చారు. చివరికి న్యాయమూర్తి సంతకంతో వివాదాలు చెర వీడే విధానాన్ని కవిత ప్రభావవంతంగా ముగిస్తుంది. న్యాయ వృత్తి గౌరవాన్ని, అంతర్గత సవాళ్లను ఆవిష్కరించిన ఈ కవిత న్యాయవాదులు, సాహిత్యవేత్తలలో చర్చకు దారితీస్తోంది.

# లలిత నగర్‌లో అక్రమ పెంట్ హౌస్ నిర్మాణం





సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ లలితానగర్ కాలనీలో అనుమతులు ఒకలాగా నిర్మాణం మాత్రం మరోలాగా నిర్మిస్తున్నారు. పెంట్ హౌస్ కు పరిమితులు లేకున్నా నిర్మాణం మాత్రం కొనసాగిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు అధికారులు ఈ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి.

# బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని బహిరంగ ఉరితీయాలి

**హైదరాబాదులో సఖి మహిళా మండలి సోదరీమణుల నిరసన ప్రదర్శన**

**ఇలాంటి సంఘటనలపై ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకోవాలి**







కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద సఖీ సోదరిమణులు కొవ్వొత్తులతో భారీ ఎత్తున నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. బీహార్ రాష్ట్రంలో వికాస్ మహతోష్ అనే దుర్మార్గుడు అభం శుభం తెలియని చిన్నారిని అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటన కు నిరసనగా హైదరాబాద్ సఖి సోదరిమణులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.భారతదేశంలో బాల బాలికలపై అత్యాచారాలు, మానభంగాలు, యాసిడ్ దాడులు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు చేయడం వంటి దుర్మార్గమైన పనులు చేస్తున్న నరహంతకులను పబ్లిక్ లో ఉరితీయాలని హైదరాబాద్ సఖి మహిళా మండలి డిమాండ్ చేస్తున్నది. భారత పార్లమెంట్లో పబ్లిక్ లో ఉరి తీసే చట్టాలను తీసుకురావాలని అందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మహిళలపై దాడి చేయాలన్నా, మానభంగాలు చేయాలన్నా, హత్యలు చేయాలన్నా గజగజ వనికి పోవాలని, అటువంటి బలమైన చట్టాలను పార్లమెంట్లో తీసుకురావాలని హైదరాబాద్ సఖి మహిళా మండలి డిమాండ్ చేస్తున్నది.భారతదేశంలో స్త్రీలకు స్వేచ్ఛ లేదు. భారతదేశంలో స్త్రీ ఒంటరిగా తిరిగే స్వాతంత్రం రాలేదు. ఒంటరిగా వెళ్లిన మహిళ లేదా బాలిక తిరిగి వచ్చేదాకా నమ్మకము లేని దుర్భర దారిద్రస్థితిలో మనం జీవిస్తున్నాం. సమాజం తలదించుకోవలసిన పరిస్థితి నెలకొంది.మహిళలపై బాలికలపై అత్యాచారాలు చేస్తూ, మానభంగాలు చేస్తూ, మహిళలను కిరాతకంగా చంపి వేస్తున్న దుర్మార్గులను నడిరోడ్డులో ఉరి తీసే చట్టాలను పార్లమెంట్లో అమలు చేయాలని హైదరాబాద్ సఖి మహిళా మండలి డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో సఖి మహిళా మండలి సోదరీమణులు కదారి అన్నపూర్ణ యాదవ్, ఎం సంగీత, పట్నాల సావిత్రి, రజిత, లక్ష్మి, అనిశెట్టి లక్ష్మీ యాదవ్, బత్తుల వరలక్ష్మి యాదవ్, పిట్ట కడప రాణి, వనిత, అనసూయ, మంజుల, లక్ష్మి, పుణ్య, ఉదయ తదితర సోదరీమణులు పాల్గొన్నారు.

# నేటి సమ్మెలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ కార్మిక, వాణిజ్య , ఆర్థిక విధానాలకు నిరసనగా నేడు దేశవ్యాప్తంగా జరిగే భారీ సార్వత్రిక సమ్మెను మహిళలు, మహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ తెలంగాణ శ్రామిక మహిళా ఫోరం కన్వీనర్ పి. ప్రేమ్ పావని, తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు ఎస్. ఛాయాదేవి పిలుపునిచ్చారు.ఈమేరకు హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతా, రక్షణలు మరియు యూనియన్ హక్కును దెబ్బతీస్తున్న నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలనీ అన్నారు. విబి -జి-రామ్-జి చట్టాన్ని రద్దు చేసి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, చిన్న, సన్నకారు రైతులకు, వ్యవసాయ కార్మికులకు హాని కలిగించే కొత్త విత్తనం చట్టం , విద్యుత్ నిబంధనలు వెనిక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో భాగంగా, బాగ్ లింగం పల్లి నుండి ఇందిరా పార్క్ వరకు భారీ కార్మికుల ప్రదర్శనలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నండూరి కరుణ కుమారి, మహిళా సమాఖ్య హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు పడాల నళిని, శ్రామిక మహిళా ఫోరం హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి లి పాల్గొన్నారు.

# జియాగూడ జోషివాడిలోని కృష్ణవేణి హైస్కూల్‌లో బాలుడిపై దాడి -తలకు తీవ్ర గాయం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః జియాగూడ దుర్గానగర్‌కు చెందిన లక్ష్మికాంత్ చారి కుమారుడు ప్రణయ్‌చారి జోషి వాడిలోగల కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్‌లో 5వ తరగతి చదువు తున్నాడు. మంగళవారం స్కూల్‌కు వెళ్ళిన ప్రణయ్ చారపై తోటి విద్యార్థి దాడిచేసి తల పగలగొట్టడం సంఘటన వెలుగులోకి వచ్చింది. లక్ష్మికాంత్ చారి కుమారుడు ప్రణయ్‌చారి మంగళవారం స్కూల్‌కు వెళ్ళిన ప్రణయ్ చారిపై తోటి విద్యార్థి దాడిచేసి తల పగల గొట్టాడు. స్కూల్ యాజమాన్యంమాత్రం పూర్తి నిర్లక్ష్యంవల్లనే ఈ సంఘటన జరిగిందని విద్యార్థి తల్లిదండ్రులు,స్థానికులు పేర్కొంటున్నారు. తలకు తీవ్ర గాయమైన తమ కుమారుడిని కుటుంబ సభ్యులు హుటాహుటీన లక్డికపూల్‌లోని శ్రీకర ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. పాఠశాల యాజమాన్యం మాత్రం సౌకర్యాల పేరుతో అడ్డగోలుగా ఫీజులు వాసులు చేస్తున్నారంటూ బాధిత తల్లిదండ్రులు, స్థానికులు ఆరోపిస్తు న్నారు. ఈ సంఘటన విషయంలో స్థానిక పోలీసులు,విద్యా శాఖ అధికారులుగాని ఏలాంటి చర్యలు తీసు కోక పోవ దంపట్ల బాధిత తల్లిదండ్రులు,స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలంటూ పార్టీలకు అతీతంగా డిమాండ్ చేస్తున్నారు.



# ఆనంద్ బాగ్ వెంకన్న స్వామి హుండి లెక్కింపు

**49 రోజులకు రూ 5,88,058 ఆదాయం: ఆలయ కార్యనిర్వహణాధికారి ఎబి రవీంద్ర రెడ్డి**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్ బాగ్ చౌరస్తా సమీపంలోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయానికి చెందిన హుండీ కానుకలను బుధవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షంలో లెక్కించారు. 49 రోజులకు గాను 5,88,058( ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల యాభై ఎనిమిది) రూపాయల ఆదా యం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణాచార్యులు, అర్చకులు తులసి వెంకట రమణాచార్యులు, ఆలయ జూనియర్ అసి స్టెంట్ సంద్ర సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు సానాది శంకర్ ,హేమంత్ కుమార్, రత్నాకర్ రావ్, అనిత, రవీందర్ రెడ్డి, గణేష్, మాజీ చైర్మన్ రాందాస్ సంతోష్, భక్తులు రత్న మాల ,రత్న కుమారి, ప్రసన్న, లక్ష్మణ్,సుబ్బారావు, టి. మధు సూదన్ రావు, ఫణికుమారి, కె వి ఎస్ ప్రసాద్, లక్ష్మీ, రవికు మార్, నాగరాజ్, పద్మజ, వెంకటేశ్వర్లు, అశోక్, సందీప్ గౌడ్, సంజయ్ కుమార్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన డా.ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో బుధవారం అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టిఎన్‌జివోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్. ముజీబ్‌హుస్సేనీ రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికిత్సకోసం వచ్చే రోగులకు,వారి సహాయకులు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశ్యంతో ప్రతి వారు తమ ట్రస్ట్‌ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి అసదుద్దీన్, మాజీ అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసెడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,శంకర్,వైదిక్,ఆసుపత్రి యూనిట్ నుంచి బి. శివకుమార్,చంద్రశేఖర్‌తోపాటు ఉస్మాన్ అలీ, జిల్లా ఏ.పి.ఆర్.ఓ.మహ్మద్ వహీద్, మహ్మద్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# బెంగుళూరు మార్కెట్‌లోకి పౌలోమి ఎస్టేట్స్

**8.86 ఎకరాల్లో 'పౌలోమి ఫ్లోరిక్' ప్రాజెక్ట్**




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ రియల్ ఎస్టేట్ మరియు బహుళ నిర్మాణ సంస్థ పౌలోమి ఎస్టేట్స్ తమ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగుళూరులోకి అడుగుపెట్టింది. 'పౌలోమి ఫ్లోరిక్' పేరుతో కొత్త నివాస ప్రాజెక్ట్‌ను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి సంజయ్ కుమార్ ఝా బుధవారం నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. నిర్మాణ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన సంస్థగా బెంగుళూరులోనూ తమ సేవలను అందించనున్నట్లు తెలిపారు.వినియోగదారులకు నాణ్యతతో కూడిన, పర్యావరణహిత గృహాలను అందించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఐజిబిసి నియమావళికి అనుగుణంగా నిర్మాణాలు చేపడుతూ, పచ్చదనం మరియు శాశ్వత అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. ఆధునిక సాంకేతికతతో పాటు పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్ట్ రూపకల్పన చేసినట్లు తెలిపారు.8.86 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్ సుమారు 1200 కోట్ల రూపాయల విలువ కలిగి ఉందని సంస్థ వెల్లడించింది. హై రైస్ నివాస సముదాయాలుగా రూపుదిద్దుకుంటున్న ఈ గృహాల్లో విశాలమైన మూడు పడకగదుల గృహాలు, ఆకర్షణీయ ల్యాండ్ స్కేపింగ్, కాలానుగుణంగా పుష్పించే పూల మొక్కలు, సమృద్ధిగా గాలి మరియు వెలుతురు ప్రసరించే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నిర్దేశిత కాలవ్యవధిలో నిర్మాణాలను పూర్తి చేసి వినియోగదారులకు అందజేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రశాంత్ రావు, మారుతి రావు, ప్రీతం సిన్హా తదితరులు పాల్గొన్నారు. 'పౌలోమి ఫ్లోరిక్' ప్రాజెక్ట్ ద్వారా బెంగుళూరు గృహ నిర్మాణ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

# క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు అర్హతగల విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం-స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ ఏ. సోని బాలదేవి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హాకింపేట్‌లోని తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరంనకుగాను,నాలుగవ తరగతిలో ప్రతిభగల విద్యార్థులనుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్,ఎం.డి. ఏ. సోని బాలదేవి జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. అసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌ద్వారా ఈనెల 26వ తేదినుంచి మార్చి, 4వ తేదివరకు మధ్యలో తమ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సెలెక్షన్లలో భాగంగా మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిలో 9 మోటార్ క్వాలిటీ పరీక్షలు జరుగుతాయని, రాష్ట్ర స్థాయిలో మెడికల్ పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. వయో పరిమితి బాలురులకు 01.09.2017 నుంచి 31.08.2018 మధ్యలో జన్మించి ఉండాలని ఆమె తెలిపారు. అభ్యర్థులు సెలెక్షన్న సమయంలో ఓరిజినల్ ఆధార్ కార్డు,3వ తరగతి బోనఫైడ్ సర్టిఫికేట్,జనన,ధృవీకరణ పత్రం, 3వ తరగతి ప్రొగ్రెస్ రిపోర్టులు,కుల ధృవీకరణ సర్టిఫికేట్,ఐదు పాస్‌ఫోర్టులు సమర్పించాలని, మరిన్ని వివరాలకు తమ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

# పారిశుద్ధ్యంపై డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి దిశానిర్దేశం

## ఆల్విన్ కాలనీ సర్కిల్ లో ఇంటింటికీ 100% చెత్త సేకరణపై సమీక్ష



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ తప్పనిసరి అని ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో హెచ్ఎంటి కమ్యూనిటీ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి అధ్యక్షత వహించగా, డిపార్ట్‌మెంటల్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ ఏఈ, ఎస్‌డబ్ల్యూఏ విభాగం అధికారులు, ఎస్ఎఫ్ఏలు, ఎస్ఏటీ డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఒక్క ఇంటి కూడా మినహాయింపు లేకుండా చెత్త సేకరణ జరగాలని ఆదేశించారు. ఇంటింటికీ 100 శాతం చెత్త సేకరణ లక్ష్యాన్ని కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఫీల్డ్ సమస్యలపై సమగ్ర చర్చ చెత్త సేకరణలో ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జాప్యం సహించేది లేదు పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకూడదని డిప్యూటీ కమిషనర్ హెచ్చరించారు. విధులను పక్కాగా నిర్వర్తించాలని ఎస్ఏటీ డ్రైవర్లు, ఎస్ఎఫ్ఏలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నగర పారిశుద్యాన్ని మెరుగుపరచడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పారిశుద్య మెరుగుదలే లక్ష్యం నగర పరిశుభ్రతను మరింత బలోపేతం చేయడం, చెత్త సేకరణ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల్లో అవగాహన పెంపు వంటి అంశాలపై సమావేశంలో చర్చించినట్లు అధికారులు తెలిపారు.

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి జోనల్ కమిషనర్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్లు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భవిష్యత్తులో కూడా అభివృద్ధి కార్యక్రమాలలో అన్ని పక్షాలు సమన్వయంతో ముందుకు సాగాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , నియోజకవర్గంలో కాలపరిమితి ముగించిన కార్పొరేటర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి, అభివృద్ధి కార్యక్రమాలలో సహకరించినందుకు పుష్ప గుచ్ఛం సమర్పించి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కృష్ణారావు కార్యవర్గ కార్యకర్తలు, మహిళ నాయకులు, ప్రజలకు కూడా తమ సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, పగుడాల శిరీష బాబురావు, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, తూము శ్రావణ్ కుమార్, పగడాలు బాబురావు, మహమూద్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రంగస్థలం జన్మనిచ్చిన అపురూప కళాకారుడు తోట సత్యానారాయణ!!





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కళాక్రతువులో. కళాకారుడే ఓ అద్భుతం!పారవశ్యాన్ని పంచి నవ్వించి , ఏడ్పించి, నవరసాలను అందించే కళాకారుడు ఓ గొప్ప సృజనకారుడు.వందల కళ్ళుఫ్లడ్ లైట్లలో సమ్మోహనాన్ని ఆవాహన చేసే కళాకారులను రంగస్థలం ఎందరినో అందించింది. సాంఘిక,పౌరాణి క,చారిత్రిక నాటకాలను అనేక పాత్రల్లో ఒదిగిపోయిన కళాకారుడు ,గొప్పగా కీర్తింపబడిన నటుడు తోట సత్యానారాయణ!తోట లక్ష్మీదేవ మ్మ,సోమేశ్వర రావుల 4వ సంతానం తోటసత్యనారా యణ. 1951 జనవరి 21న ఏపీలోని హనుమాన్ జంక్షన్‌లో తోట జన్మించారు. 14వ యేటనే హరిశ్చంద్ర నాటకంలో లోహితాస్యుడి పాత్రను పోషించారు. రిక్షావాడు, దొరికిపోయిన దొంగలు ఉత్తమ నటన ప్రదర్శించి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. నాటుగిళ్ల చావిడి, పట్టాలు తప్పిన బండి నాటకాల్లో నటించారు. 1969పంవత్సరంలో మచిలీపట్నం లో నటనాలయం–నాటకాన్ని ప్రదర్శించారు తోట.మహానటుడజీ గుమ్మడి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వేమన –నాటకంలో అనవేమారెడ్డిలో అద్భుత నటన ప్రదర్శించారు. ధృతరాష్ట్రుని పాత్ర వీరికి మంచి పేరు తె చ్చిపెట్టింది. 3సార్లు గరుడ అవార్డు తిరుపతిలో అందుకున్నారు. 75యేళ్ళవయస్సులోనూ రంగస్థలంపై అభిరుచి పెరుగుతూనే ఉంది, సందర్భం వచ్చినప్పుడల్లా తన నటనతో అద్భుతాలు సృష్టిస్తున్నారు తోట సత్యానారాయణ. మెగాస్టార్ చిరంజీవితో కలిసి పలు చిత్రాల్లో నటించారు. ఖైదీనెంబర్150, మహర్షి చిత్రాల్లో నటించారు. రాంచరణ్ సినిమా 'పెద్ది 'లో నటించారు.కళామతల్లికే జీవితాన్ని అంకితం చేసిన నట సార్వభౌముడు తోట సత్యానారాయణ !యువత నుండి రంగస్థలంపై మక్కువ పెరగాలని తోట సత్యనారాయణ కోరుతున్నారు.పద్యనాటకాల్తో భాషాప్రావీణ్యం పెరుగుతుందని, తెలుగు భాష పరిరక్షణకు రంగస్థలం, కళాకారులు చేస్తున్న సేవ అనిర్వచనీయమని తోటసత్యనారాయణ పేర్కొన్నారు!రంగస్థలం జన్మనిచ్చిన అపురూప కళాకారుడు తోటసత్యనారాయణ!!

# వ్యాపారస్తులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.. సిఐ రాజశేఖర్ రెడ్డి

## కేపీహెచ్‌బి పోలీస్ స్టేషన్‌లో వ్యాపార యజమానులతో సమావేశం



కూకట్ పల్లి మేజర్ న్యూస్: వ్యాపార నిర్వహణలో చట్టపరమైన నిబంధనలు కచ్చితంగా పాటించాలని కేపిహెచ్బి సిఐ రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుకాణాలు వివిధ వాణిజ్య సంస్థల యజమానులతో పోలీసులు కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని సంస్థలు అనుమతించబడిన సమయ పరిమితులలోపు వ్యాపారాలను మూసివేయాలని ఆదేశించారు. అలాగే జిహెచ్ఎంసి అనుమతి, ట్రేడ్ లైసెన్స్, జిఎస్టి రిజిస్ట్రేషన్, కార్మిక లైసెన్స్, ఆహార భద్రతా లైసెన్స్ వంటి తప్పనిసరి అనుమతులు, లైసెన్సులు యజమానులు తప్పనిసరిగా పొందాలని సూచించారు. వ్యాపార ప్రాంగణాల్లో భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించిన సిఐ, ప్రవేశ ద్వారాలు, నిష్క్రమణ మార్గాలు పని ప్రాంతాలను కవర్ చేసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఫుటేజ్ సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. ఏ విధమైన చట్టవిరుద్ధ కార్యకలాపాలు, ప్రజా ఇబ్బందులు లేదా జూదం జరగకుండా యజమానులు బాధ్యత వహించాలని హెచ్చరించారు. వ్యాపార ప్రయోజనాల కోసం ఫుట్‌పాత్‌లు, రోడ్లు లేదా ఇతర బహిరంగ ప్రదేశాలను ఆక్రమించవద్దని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని, పునరావృతమయ్యే లేదా తీవ్రమైన ఉల్లంఘనల సందర్భంలో ట్రేడ్ లైసెన్స్, జిఎస్టి రిజిస్ట్రేషన్ సహా ఇతర చట్టబద్ధ అనుమతుల రద్దుకు సంబంధిత విభాగాలకు ప్రతిపాదనలు పంపబడతాయని సిఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.



# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా జిల్లా గణేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఆల్విన్ కాలనీ, శిల్పాబృందావనం నాగమ్మ కాలనీ వాసుల వర్షపు నీటి ముంపు సమస్యపై స్థానిక శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి పిర్యాదు చేశారు. సమస్యను గమనించిన ఎమ్మెల్యే గాంధీ ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకుడు గణేష్ నాయకత్వంలో అధికారులు ఫీల్డ్‌కి వచ్చి పరిస్థితిని పరిశీలించారు. డీఈ మౌనిక, ఏఈ యుగేందర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి తదితర అధికారులు స్థానంలో ఉన్నవారితో కలసి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ, “మా ఎమ్మెల్యే గాంధీ సూచనల మేరకు అధికారులు సమస్యను గమనించి, త్వరగా పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. వర్షపు నీరు నిలవడం వల్ల కాలనీలో ఎదురవుతున్న అసౌకర్యాన్ని త్వరగా తొలగించేందుకు చర్యలు తీసుకోబడతాయి” అని తెలిపారు.

# చేవెళ్ల మున్సిపాలిటీలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వడ్డేపల్లి రాజేష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చేవెళ్ల మున్సిపాలిటీలో పోలింగ్ జరుగుతున్న సందర్భంగా, మున్సిపాలిటీ బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు స్థానిక పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను సంప్రదించి, ఎన్నికలు పూర్తిగా స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా, శాంతియుత వాతావరణంలో జరగాలని సూచించారు. అలాగే, బీజేపీ పోలింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సహకరించాల్సిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, పోలింగ్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ డివిజన్‌లో కొత్త సెవరేజ్ పైప్‌లైన్ పనులను పరిశీలించిన నార్నె శ్రీనివాస రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని వెస్టర్న్ హిల్స్ సొసైటీ, అడ్డగుట్ట కాలనీ రోడ్ నంబర్ 11 లో నూతనంగా నిర్మిస్తున్న సెవరేజ్ పైప్‌లైన్ పనులను మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు , జలమండలి జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పాత సెవరేజ్ పైప్‌లైన్ స్థానంలో 300 డైయామీటర్ పైప్‌లైన్ మ్యాన్‌హోల్స్ ను నిర్మించడానికి పనులు ప్రారంభించామని తెలిపారు. అలాగే, ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తారని, కాలనీలను సమస్య రహిత, ఆదర్శవంతమైన వాతావరణం కలిగిన, అభివృద్ధి చెందిన ప్రాంతాలుగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే కాక, అన్ని రకాల మౌలిక వసతులను అందించడంలో ఆయన తనవంతు కృషి చేస్తారని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.కార్యక్రమంలో జలమండలి సూపర్వైజర్ నరేంద్ర, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన మ్యాచ్ పాయింట్ అకాడమీ క్రీడాకారులు







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 11 : చిన్నారులను పాఠశాల స్థాయి నుంచి విద్యతోపాటు క్రీడలలోనూ ప్రోత్సహించాలని అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ రెడ్డి అన్నారు. గత నాలుగు రోజులుగా ఇండోర్ స్టేడియంలో ది గాడియమ్ పాఠశాల ఆధ్వర్యంలో జరుగుతున్న ది గాడియమ్ 6వ ఎడిషన్ తెలంగాణ రాష్ట్ర ఓపెన్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ బుధవారంతో ముగిసింది. ఈ టోర్నీలో మ్యాచ్ పాయింట్ అకాడమీకి చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభను కనబరిచారు. అండర్ 13 విభాగంలో కేయ కోసరాజు మొదటి స్థానంలో నిలువగా, అండర్ 11 బాలికల డబుల్స్ విభాగంలో నర్రా హర్షిని, శాన్వి లు రజత పతకాన్ని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ అకాడమీ వ్యవస్థాపకులు ముప్పాల వేణు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో తమ సంస్థ నుంచి మరింతమంది క్రీడాకారులను దేశానికి అందించడమే లక్ష్యమని వెల్లడించారు. తమ అకాడమీ కోచింగ్ సిబ్బంది ఎంతో క్రమశిక్షణతో శిక్షణ ఇవ్వడమే మా విజయాలకు కారణమని తెలిపారు. అనంతరం వివిధ విభాగాలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాటమరాజు జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- కాటమరాజు చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలి
- ఈనెల 14న కాటమ రాజు జయంతిని గ్రామ, గ్రామాన నిర్వహించాలి
- యాదవ జె.ఏ.సి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃదక్షిణ భారత దేశ బహుజనుల రాజు అయిన కాటమరాజు జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని యాదవ జెఎసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. కాటమరాజు చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలన్నారు. ఈనెల 14వ తేదీన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కాటమరాజు జయంతి వేడుకలను యాదవులు, బహుజనులు అందరూ కలిసి గ్రామ, గ్రామాన భారీ ఎత్తున నిర్వహించాలని అజయ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. దక్షిణ భారత దేశంలో పశు సంపదను కాపాడిన గొప్ప వీరుడు కాటమరాజు అని, నోరు లేని పశువుల కోసం పోరాటం చేసిన మహనీయుడు కాటమరాజన్నారు. మానవాళికి పాలు, పెరుగును, నెయ్యిని పరిచయం చేసిన గొప్ప నాయకుడు అని తెలిపారు. కాటమరాజు తన రాజ్యంలో సబ్బండ వర్గాల ప్రజలకు బహుజనులకు పెద్ద పీట వేశారన్నారు. కాటమరాజు పోరాట స్ఫూర్తిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.

# చేసింది చారెడు చెప్పుకునేది బారెడు

- తాజా మాజీ కార్పోరేటర్ తీరుపై జిట్టా గరం
- గత టి.ఆర్.ఎస్ హయాంలోనే ఎల్బీనగర్ నియోజకవర్గంలో 5వేల 5 వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయి
- కాంగ్రెస్ కార్పోరేటర్లు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి
- వనస్థలిపుర ం మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్రెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం ప్రాంతంలో ఒక సారి కౌన్సిలర్గా, రెండు సార్లు కార్పోరేటర్గా తాను అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, తాజా మాజీ కార్పోరేటర్ రెండేళ్ల ఆయన పదవీకాలంలో చేసింది సారెడైతే చెప్పుకునేది బారెడుగా ఉందని వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్రెడ్డి ఆరోపించారు. ఏదో కొన్ని పనులు చేయించవచ్చు కానీ మొత్తం నేనే చేయించానని చెప్పుకోవడం, టెండర్ ప్రాసెస్లో ఉన్న వాటిని కూడా చేశామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బుధవారం కాంప్లెక్స్లోని బి.ఆర్.ఎస్ కార్యాలయంలో బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి జిట్టా రాజశేఖర్రెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురం ఏర్పాటు సమయంలో కేవలం రెడ్ వాటర్ ట్యాంక్, గ్రీన్ వాటర్ట్యాంక్, వైట వాటర్ట్యాంకులు మాత్రమే ఉండేవని, పెరుగుతున్న జనాభా, పెరిగిన కాలనీలకు అనుగుణంగా నేను, ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్రెడ్డి వనస్థలిపరం లో మరెన్నో వాటర్ రిజర్వాయర్లు కట్టించి ప్రజలకు మెరుగైన తాగునీటిని అందించామని, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీని పునర్మించి,ట్రంక్ లైన్లు ఏర్పాటు చేసి, బాక్స్ డ్రైన్లు ఏర్పాటు చేయించి డివిజన్లలో మురుగునీటి సమస్య పరిష్కారం చేశామన్నారు. ఏదో కొన్ని పనులు చేసి అంతాతానే చేశానని చెప్పుకోవడం అంటే ప్రజలను పిచ్చోళ్లను చేయడమేనని, ఇదంతా ప్రజలు నమ్మరని ఎవరేం చేశారో వనస్థలి వాసులకు తెలుసని జిట్టా రాజశేఖర్రెడ్డి అన్నారు. గత టి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎల్బీనగర్ నియోజకవర్గంకు 5వేల 5 వందల కోట్ల రూపాయల నిధులతో అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని, ఇపుడున్న ఫ్లై ఓవర్లు, అండర్ పాస్లు, వరద నీటి కాలువల ఏర్పాటు వారికి కనబడడం లేదా అన్ని ప్రశ్నించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఏదో కొంత చేసి అంతా తామే చేశామని చెబితె ప్రజలు నమ్మరని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ కార్పోరేటర్లు, నియోజకవర్గం ఇన్చార్జ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేదంటే తగిన చర్యలు తప్పవని జిట్టా రాజశేఖర్రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్గౌడ్, ఉద్యమ నాయకులు దూసరి మధుగౌడ్, సీనియర్ నాయకులు జి.ఆనంద్రాజ్, వనస్థలిపురం డివిజన్ సోషల్ మీడియా కన్వీనర్ రవికుమార్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు చైన్ స్నాచింగ్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హాస్పటల్లో పని ముగించుకొని హాస్టల్ కి వెళుతున్న నర్సు మెడలోని బంగారు చైనును దుండగుడు లాక్కెళ్ళిన ఘటన అబిడ్స్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఇన్స్పెక్టర్ పరశురాం వివరాల ప్రకారం.. అబిడ్స్ చాపల్ రోడ్డు లోని మల్లారెడ్డి హాస్పిటల్ లో నర్సుగా పని చేస్తున్న శిరీష పని ముగించుకొని ఉదయం అదే రోడ్ లో నీ తను ఉంటున్న మౌనిక ప్రైవేట్ లేడీస్ హాస్టల్ కు వెళ్తుంది. ఈ సమయంలో గుర్తు తెలియని దుండగుడు ఆమెను వెంబడించి , మెడలోని 2.5 తులాల బంగారు గొలుసులు లాక్కొని పరారయ్యాడు. ఈ విషయం తెలిసిన వెంటనే స్టేషన్ సెంట్రీ హాస్టల్ కి వెళ్లి జరిగిన ఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడే క్రైమ్ నెంబర్ 42/2016, సెక్షన్ 304 బి ఎన్ ఎస్ ప్రకారం, ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన పత్రాన్ని ఇన్స్పెక్టర్ ఆమెకు అందజేశారు. సీసీ కెమెరాలు, లభించిన ఆనవాళ్ళ ప్రకారం దొంగను పట్టుకునేందుకు తదుపరి ఇన్వెస్టిగేషన్ సాగిస్తున్నట్లుగా తెలిపారు.

## నేటి దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃకేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 వ తేదీ నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సమ్మెను కార్మిక లోకం జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు తెలిపారు. ఈ మేరకు సిఐటియు ఆధ్వర్యంలో హయత్నగర్, ఎల్బీనగర్, సరూర్నగర్ సర్కిల్ల పరిధిలో జీపు జాత ద్వారా వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు హయత్నగర్ సర్కిల్ కన్వీనర్ చింతపల్లి కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి పాల్గొని కార్మికులు కొట్లాడి సాధించుకున్న 29 లేబర్ చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్లు అమలు అయితే కార్మికులకు ఉద్యోగ బధ్రత లేకుండా పోతుందని, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సదుపాయాలు కోల్పోతారని, 8 గంటల పని విధానం పోయి 12 గంటల పని విధానం వస్తుందన్నారు. సంఘం పెట్టాలంటే కఠినమైన ఆంక్షలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లేపాక వీరయ్య, సిఐటియు ట్రాన్స్పోర్ట్ జిల్లా అద్యక్షుడు ముషం నరహరి, నాయకులు వెంకన్న, రామస్వామి, లక్ష్మణ్, శివ, కార్మికులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



మియాపూర్,మేజర్ న్యూస్ : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మియాపూర్ ఎస్ఐ మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో సుమారు 45--50 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మదీనాగూడ మియాపూర్ నుండి లింగంపల్లి వైపు వెళ్లే రహదారిపై, అర్చన ఆసుపత్రి ఎదురుగా గుర్తు తెలియని టిప్పర్ వాహనం ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని స్థానికులు వెంటనే పి.ఆర్.కె ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ వాహనం,డ్రైవర్ను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు మియాపూర్ పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

# సోమాజిగూడలో వైశ్యరాజు జ్యూయలర్స్ వారి నూతన షోరూమ్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సోమాజిగూడలో వైశ్యరాజు జ్యూయలర్స్ వారి నూతన షోరూమ్‌ను సినీ తార కాజల్ ఆగర్వాల్ చేతులమీదుగా ప్రా రం భం చేశారు. మొదటి కొను గోలును జామి భోజ రాజు చేసారు. వైశ్యరాజు జ్యూయ లర్స్ మేనేజింగ్ డైరక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు మాట్లాడుతూ మా ప్రయాణం విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమై, బుధవారం 16వ బ్రాంచ్‌గా హైదరా బాద్, సోమాజిగూడలో ప్రారంభం అయినందుకు చాలా సంతోషంగా ఉంద న్నారు. విన్నూతమైన కలక్షన్‌లతో ప్రారంభోత్సవ ఆఫర్‌గా అన్ని రకాల 22కెటి బంగారు ఆభరణాలపై ఫ్లాట్ 6% తరుగుకే ఆభరణాలును పొందవచ్చు. వివిఎస్ క్లారిటీ, ఇఎఫ్ కలర్,ఐ జిఐ సర్టిఫైడ్ డైమండ్ క్యారెట్స్ రూ.49,500/-నుండి ప్రారంభం. అలాగే సాదారణ వెండి వస్తువులపై తరుగు లేదు, మజూరి లేదు, జిఎస్‌టిని కూడా మీ తరుపున మేమే చెల్లిస్తామ న్నారు. అదనముగా కేజి వెండి వస్తువుల కొనుగో లుపై కేజికి 15,000/- వరకు తగ్గింపు. ఈ ఆఫర్ కొన్ని రోజులు మాత్రమే! ప్రతి ఒక్కరూ షోరూముకి విచ్చేసి, మా ప్రత్యేకమైన డిజైనరీ కలక్షనులు ఎంపిక చేసుకొని, ఈ ఆఫర్‌ను వినియోగిం చుకోవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమములో వైశ్యరాజు జ్యూయలర్స్ చైర్మన్- వైశ్యరాజు ఫల్గుణరాజు, సంస్థ డైరక్టర్లు వైశ్యరాజు నరేష్, వైశ్యరాజు కిరణ్ కుమార్ రాజు పాల్గొన్నారు.

# రూ.168 కోట్లతో నేరేడ్‌మెట్ డివిజన్‌ను అభివృద్ధి చేశా

- కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి
- నేరేడ్ మెట్ డివిజన్ అభివృద్ధి ఆగదు...ఇది నిరంతరం కొనసాగుతుంది
- నేరేడ్ మెట్ డివిజన్ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తన ఐదేళ్ల పదవీ కాలంలో రూ.168 కోట్లతో నేరేడ్‌మెట్ 136వ డివిజన్ ను అభివృద్ధి చేశానని కార్పొరేటర్ కొతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి తెలిపా రు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో గడచిన ఈ 5 సంవత్సరాల తన పదవీ కాలంలో నేరేడ్ మెట్ డివిజన్ లో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో రూ.168 కోట్లతో నేరేడ్ మెట్ డివిజన్ లోని పలు కాలనీలు, బస్తీలలో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, థీమ్ పార్కులు, కమ్యూనిటీ హాల్స్, శ్మశాన వాటికలు, వీధి దీపా లు వంటి మౌలిక సదుపాయాల కోసం సుమారు రూ.108 కోట్ల ఖర్చు పెట్టానన్నారు. అలాగే రూ.53 కోట్లతో బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేశానని తెలిపారు. యాప్రాల్ నాగిరెడ్డి చెరువు నుండి కాప్రా చెరువు వరకు రూ.43 కోట్లు, ఎంప్లాయిస్ కాలనీలో రూ.6 కోట్లు, అండాల్ హోమ్స్ లో రూ.2 కోట్లు, బ్యాంక్ కాలనీలో రూ.3 కోట్లు, ఆర్‌కేపురం చెరువు సుందరీకరణకు రూ.6 కోట్లు, నేరేడ్‌మెట్ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌కు రూ.1 కోటి, పలు కాలనీలలో సీసీ కెమెరాల కోసం రూ.30 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో డివిజన్ పరిధిలో దాదాపు రూ 4.16 కోట్లతో అభివృద్ధి పనులకు శాంక్షన్స్ వచ్చా యన్నారు. దీనిలో ముఖ్యంగా అమ్ముగూడ శ్మశాన వాటిక అభివృద్ధి, కాలనీలలో కొత్త బోర్‌వెల్స్ ఏర్పాటు, కొన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టామన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి చేశానని, రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం చేశానన్నారు. తాను గెలిచిన నాటి నుంచి ప్రతి కాలనీలో పర్యటించి, సమస్యలను పరిష్కరించే బాధ్యత తీసుకున్నానని ఆమె చెప్పారు. అన్ని కాలనీలలో సమానంగా అభివృద్ధి పనులు చేశానన్నారు. నేరేడ్ మెట్ డివిజన్‌లో సగానికి పైగా కాలనీల్లో నూటికి నూరు శాతం మౌలిక వసతులు కల్పించానని, ఇప్పటి వరకూ మొత్తం మీద 60--70 శాతం మేర అభివృద్ధి పనులు పూర్తయ్యా యనని, మిగిలిన పనులు కూడా అధికారుల సహాకారంతో త్వరలో పూర్తి చేయిస్తానని ఆమె స్పష్టం చేశారు. ఇంకా రూ.15--20 కోట్ల మేర కొత్తగా అభివృద్ధి పనులకు ప్రతిపా దనలను ఇటీవలే జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, జోనల్ కమి షనర్ సంచిత్ గంగ్వార్ లకు అందజేశానని ఆమె తెలిపారు. తన పదవీ కాలం ముగిసినప్పటికి నేరేడ్ మెట్ డివిజన్ అభివృద్ధి ఆగదు.. నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ 5 సంవత్సరాలు పాలనలో నేరేడ్ మెట్ డివిజన్ అభివృద్ధికి సహకరించిన జీహెచ్‌ఎంసీ మేయర్, కమిషనర్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, అధికారులు,డివిజన్ ప్రజలకు, వివిధ కాలనీల అధ్యక్షులకు, సభ్యులకు, , అధికారులకు కార్పొరేటర్ కొతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండానే ఆధునిక పద్ధతుల్లో చికిత్స చేయవచ్చు : మెడికవర్ హాస్పిటల్స్

## విజయవంతంగా 72 ఏళ్ల వృద్ధురాలికి మిట్రల్ వాల్వ్ లీకేజీపై చికిత్స




సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : వృద్ధాప్యంలో గుండె ఆపరేషన్ అంటే ప్రమాదమనే భయాన్ని చెదరగొడుతూ, ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండానే 72 ఏళ్ల వృద్ధురాలికి విజయవంతంగా చికిత్స అందించినట్లు సికింద్రాబాద్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు. ఈ మేరకు సికింద్రాబాద్ లోని మెడికవర్ ఆసుపత్రిలో విలేకరుల సమావేశంలో డైరెక్టర్--స్ట్రక్చరల్ హార్ట్ డిసీజ్ ఉ అడ్వాన్స్ కోరనరీ ఇంటర్వెన్షన్స్ డా. ప్రమోద్ కుమార్ కుచులకంటి శస్త్ర చికిత్సకు సంబంధించిన వివరాలను వైద్యులు వెల్లడించారు. కొన్ని నెలలుగా రోగికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చిన్న పని చేసినా ఆయాసం, తీవ్ర అలసట వంటి సమస్యలు ఉండేవని మొదట వీటిని వయస్సు ప్రభావంగా భావించి నిర్లక్ష్యం చేశారన్నారు. అయితే పరిస్థితి విషమించి గుండె వైఫల్యంతో ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. పరీక్షల్లో ఆమె మిట్రల్ వాల్వ్‌లో తీవ్రమైన లీకేజ్ ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఆమె వయస్సు, ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఓపెన్ హార్ట్ సర్జరీ ప్రమాదకరమని భావించి కేసును సమగ్రంగా పరిశీలించి మల్టీడిసిప్లినరీ హార్ట్ టీమ్ డా. సాగర్ చంద్రశేఖర్ భుయార్, డా. ఎన్. శివ ప్రసాద్ నాయుడు, డా. అమరేంద్ర కుమార్ సింగ్, డా. పర్వత్రాజ్ వరుణ్ గౌతమ్, డా. సుబ్రహ్మణ్యం సమన్వయంతో కాథెటర్ ద్వారా మినిమల్ ఇన్వేసివ్ పద్ధతిలో చికిత్స నిర్వహించారు. కాలి రక్తనాళం ద్వారా చిన్న ట్యూబ్ పంపించి, ఆధునిక ఇమేజింగ్ సాయంతో వాల్వ్ లీకేజీని తగ్గించామన్నారు. వృద్ధుల్లో కనిపించే ఆయాసం, అలసటను కేవలం వయస్సు కారణంగా భావించకూడదన్నారు. సకాలంలో పరీక్షలు చేయించుకుంటే ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండానే ఆధునిక పద్ధతుల్లో సురక్షితంగా చికిత్స చేయవచ్చు అన్నారు. హార్ట్ టీమ్ సమిష్టి నిర్ణయం వల్ల ప్రతి రోగికి తగిన చికిత్సను ఎంపిక చేయడం సాధ్యమవుతోంది అన్నారు.

# శ్రీసాయి విద్యాలయం 39వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: పిల్లలకు నిణ్యమైన విద్యను అందించే విద్యా సంస్థలను తగిన విధంగా ప్రోత్సహిస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు అన్నారు. సీతాఫలమండిలోని శ్రీ సాయి విద్యాలయం వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం సీతాఫలమండి ఎమ్మెల్యే క్యాపం కార్యాలయం వద్ద ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 39 సంవత్సరాలుగా సికింద్రాబాద్ విద్యార్థులకు సాయి విద్యాలయం గ్రూపు సంస్థలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ వెంకటేష్, మాజీ కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ



ప్రజాకవి అందెశ్రీ -కవితా సంకలనం సంపాదకత్వం డా. వైరాగ్యం ప్రభాకర్ అందించారు. కె. అమృత జ్యోత్స్న రచించిన అమ్మ కథలు - 2 పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం త్యాగరాయ గానసభలో జరిగింది. భవాని సాహిత్య వేదిక ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బైసా దేవదాసు పాణ్యం దత్త శర్మ డా. నాళ్ళేశ్వరం శంకరం మౌనశ్రీమల్లిక్ అతిథులుగా పాల్గొన్నారు...

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత" - డీసీ చాముండేశ్వరి

## హైదర్‌నగర్ డివిజన్ 243లో శుభ్రత శిబిరం




కూకట్ పల్లి మేజర్ న్యూస్: పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం కీలకము, అని ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి అన్నారు. స్థానికులు స్వచ్ఛతను కాపాడే బాధ్యతను తీసుకుంటే మాత్రమే, గ్రామాలు, నగరాలు సుస్థిరంగా శుభ్రంగా ఉంటాయని ఆమె హెచ్చరించారు హైదర్‌నగర్ డివిజన్ 243 పరిధిలో చెత్త దుర్బలమైన పాయింట్‌గా గుర్తించిన ప్రాంతం నుండి సెల్ఫీ పాయింట్ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం గురువారం విజయ వంతంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో చెత్త తొలగింపు, శుభ్రపరిచే పనులను సమగ్రంగా చేపట్టి, ముందు--తరువాతా ఫోటోల ద్వారా పురోగతిని నమోదు చేశారు. అనంతరం ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి మాట్లాడుతూ, "పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత. శుభ్రమైన పరిసరాలు ప్రజల సహకారంతోనే సాధ్యమవుతాయి అని పేర్కొన్నారు. శాశ్వత పరిశుభ్రత సాధన కోసం విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ చర్యల ఫలితంగా పరిసరాల పరిశుభ్రత గణనీయంగా మెరుగుపడగా, స్థానికుల్లో శుభ్రతపై అవగాహన పెరిగింది. అధికారులు, ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించి, చెత్త దుర్బల ప్రాంతాలను పూర్తిగా నిర్మూలించడానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ హెచ్డవీయం, ఏఈ ఆర్ పి లు, ఎస్ఎఫ్ఏ, ఎస్ఆర్పిలు సంబంధిత లు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు. డీసీ చాముండేశ్వరి ప్రత్యక్ష పర్యవేక్షణలో పనులను వేగవంతం చేశారు.

## కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ధన్యవాదాలు తెలిపిన నియోజకవర్గ కార్పొరేటర్ల

కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కోసం అన్ని పక్షాల సహకారం కొనసాగుతూనే ఉంటుందని, స్థానిక ప్రజల కోసం కృషి చేయడం తన ముఖ్య బాధ్యత అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బుధవారం, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్లు సమావేశమై, ఎమ్మెల్యేకు అభివృద్ధి కార్యక్రమాల్లో సహకరించినందుకు ప్రత్యేకంగా పుష్పగుచ్ఛాలు సమర్పించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లలో ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, పగుడాల శిరీష బాబురావు, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, మందడి శ్రీనివాసరావు, తూము శ్రావణ్ కుమార్, పగడాలు బాబురావు, మహమూద్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# టౌన్ ప్లానింగ్‌ను తినేస్తున్న న్యాక్ ఇంజనీర్లు, చైన్‌మెన్లు

- కూకట్‌పల్లి--మూసాపేట్, ఆల్విన్ కాలనీ సర్కిళ్లలో అక్రమ నిర్మాణాల పేరుతో బహిరంగ దోపిడీ
- రక్షకులే భక్షకులుగా మారిన వ్యవస్థ
- నిబంధనల అమలు ముసుగులో బెదిరింపులు... వసూళ్లే అసలు లక్ష్యం
- ప్రజావాణి ఫిర్యాదులకూ తాళం
- న్యాక్ ఇంజనీర్లు--చైన్‌మెన్ల చేతుల్లోనే న్యాయం బందీ
- గల్లీ లీడర్లతో చేతులు కలిపిన అధికారులు
- అక్రమ భవనాలకు రక్షణ... ప్రజా ప్రయోజనాలకు తూట్లు
- రింగ్ మాస్టర్లుగా మారిన న్యాక్ ఇంజనీర్లు, చైన్‌మెన్లపై చర్యలు కోరుతున్న ప్రజలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : టౌన్ ప్లానింగ్ వ్యవస్థ ప్రజల భద్రత, క్రమబద్ధమైన పట్టణ అభివృద్ధి కోసం ఉండాల్సినది. కానీ కూకట్‌పల్లి, మూసాపేట్, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో అదే వ్యవస్థను న్యాక్ ఇంజనీర్లు, చైన్‌మెన్లు తమ వ్యక్తిగత ఆదాయ వనరుగా మార్చుకున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, వాటికే అండగా నిలుస్తూ రింగ్ మాస్టర్లుగా మారారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రక్షకులే భక్షకులుగా మారిన వ్యవస్థ ప్రత్యేకంగా కేపిహెచ్బి వసంత్ నగర్, బాలాజీ నగర్, కైతలాపూర్, మూసాపేట్, గాయత్రి నగర్, అల్లాపూర్, హైదర్ నగర్, భాగ్యనగర్ కాలనీ, వెంకటేశ్వర్ నగర్, వివేకానంద నగర్, ప్రశాంతి నగర్ డివిజన్లలో నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లు, అదనపు అంతస్తులతో భారీ భవనాలు వెలుస్తున్నాయి. ఇవన్నీ అధికారుల కళ్లముందే జరుగుతున్నా ఒక్కటంటే ఒక్క అక్రమ భవనంపైనా కఠిన చర్యలు లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

**నిబంధనల అమలు ముసుగులో బెదిరింపులు .. నిర్మాణదారుల కథనం ప్రకారం --**
--ఒక్క ఫ్లోర్ అధికంగా నిర్మిస్తే చాలు, "మీ భవనం మీద ఫిర్యాదులొచ్చాయి" అంటూ న్యాక్ ఇంజనీర్లు, చైన్‌మెన్లు రంగంలోకి దిగుతున్నారు. అధికారిక నోటీసులు లేకుండానే కూల్చివేతల బెదిరింపులు, సైట్ వద్ద హడావుడి సృష్టించడం ఇక్కడ సాధారణమైపోయింది. చివరకు భయపడిన నిర్మాణదారులు అడిగినంత 'సమర్పించుకుంటేనే' నిర్మాణం కొనసాగుతుందన్న పరిస్థితి నెలకొంది.

**"ఫిర్యాదులొచ్చాయి" అంటూ బ్లాక్‌మైలింగ్..**
విషయం బయటకు చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయంటూ హెచ్చరికలు ఇవ్వడం, గల్లీ లీడర్లను మధ్యవర్తులుగా పెట్టుకుని వసూళ్లు చేయడం ఓ వ్యవస్థగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. న్యాక్ ఇంజనీర్లు--చైన్‌మెన్లకు గల్లీ లీడర్లు సూత్రధారులుగా, పాత్రధారులుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రజావాణి ఫిర్యాదులకూ తాళం..** ఇప్పటికే కూకట్‌పల్లి, ఆల్విన్ కాలనీ, మూసాపేట్ సర్కిల్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో లిఖితపూర్వక ఫిర్యాదులు అందాయి. ఉన్నతాధికారులు ఫిర్యాదులను సంబంధిత సెక్షన్లకు పంపుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం అవి తాత్కాలిక కూల్చివేతలకే పరిమితమై చివరకు బుట్టదాఖలవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. కొన్నాళ్లు నిర్మాణాలు నిలిపివేసినట్టు చూపించి, ఆ తర్వాత మళ్లీ "గ్రీన్ సిగ్నల్" ఇచ్చినట్టుగా వ్యవహరించడం ద్వారా అక్రమ నిర్మాణాలు పూర్తవుతున్నాయి. **న్యాయం బందీ... అక్రమాలకు రక్షణ ...** భవనాలు పూర్తయ్యాక పేయింటింగ్ వేసి నివాసాల్లోకి వెళ్లిపోయిన తర్వాత, వాటిపై వచ్చిన ఫిర్యాదులు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇది అధికారుల నిర్వాకమా? లేక కావాలనే చేస్తున్న నిర్లక్ష్యమా? అన్న ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి.

**పౌర జీవితంపై పెనుభారం...**
అక్రమ నిర్మాణాల వల్ల డ్రైనేజీలు పొంగిపొర్లడం, నిర్మాణ సామాగ్రి రోడ్లపైనే నిల్వ చేయడంతో ట్రాఫిక్ జామ్‌లు, తాగునీటి కలుషితం వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయి. అయినా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది.

**ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా?...**
అనేక ఫిర్యాదులు, స్పష్టమైన నిబంధనల ఉల్లంఘనలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క భవనంపైనా కఠిన చర్యలు లేకపోవడం వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తోంది. ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకునేలోపే ఉన్నతాధికారులు మేల్కొని, రింగ్ మాస్టర్లుగా మారిన న్యాక్ ఇంజనీర్లు, చైన్‌మెన్లపై కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సన్మానం!!



ముసీరాబాద్ మేజర్ న్యూస్ : అధికారికంగా 5 ఏళ్లలి కార్పొరేటర్ బాధ్యతలను సంపూర్ణంగా పూర్తి చేసుకున్న ఎ.పావని వినయ్ కుమార్‌ని వారి కార్యాలయం వద్ద బిజెపి సీనియర్ నాయకులు రత్న సాయి చంద్ ఆధ్వర్యంలో డివిజన్ బిజెపి సీనియర్ నాయకులతో కలిసి సన్మానించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోనే గాంధీనగర్ డివిజన్ ను అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలిపి, ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన కార్పొరేటర్ కి బిజెపి పార్టీ తరపున అభినందనలులి తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏ. వినయ్ కుమార్ డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్ నాయకులు శ్రీకాంత్, దామోదర్, ఎం.ఉమేష్, సత్తి రెడ్డి, ప్రకాష్ యాదవ్, సురేష్ రాజు, ఆనంద్ రావు, శ్రీనివాస్ యాదవ్, సాయి కుమార్, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి రామాలయంలో హనుమంతుడు-గరుత్మంతుడు విగ్రహ ప్రతిష్టకు సమీక్ష సమావేశం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లి రామాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో దేవాలయ చైర్మన్లు, మాజీ చైర్మన్లు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. సమావేశంలో రామాలయంలోని హనుమంతుడు గరుత్మంతుడు విగ్రహాల ప్రతిష్టాపన ఏర్పాట్లపై చర్చ జరిగింది. శాస్త్రసంబంధమైన మార్గదర్శకత్వం ప్రకారం, విగ్రహాలను ప్రతిష్ఠించడానికి మంచి రోజును ఎంపిక చేసి, అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయడం నిర్ణయించబడింది. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఆలయంలోని భక్తులకు మరింత శ్రద్ధగా, సంపూర్ణమైన విధంగా ఆచారాల నిర్వహణకు దోహదపడేలా ఏర్పాట్లు చేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్లు, ఆండాళ్ కుంకుమార్చన , మాజీ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యం : డా. యశ్వంత్ వర్మ




కూకట్‌పల్లి, మేజర్ న్యూస్: ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించడమే పద్మజా హాస్పిటల్ ప్రధాన లక్ష్యమని హాస్పిటల్ ఎండీ డా. యశ్వంత్ వర్మ తెలిపారు. జగద్గిరిగుట్టలోని పద్మజా హాస్పిటల్ రెండవ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఆయన ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా డా. యశ్వంత్ వర్మ మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో రిస్క్ గల సర్జరీలను సైతం విజయవంతంగా నిర్వహిస్తూ, తక్కువ సమయంలోనే స్థానిక ప్రజల విశ్వాసాన్ని పొందడం ఆనందదాయకమని హర్షం వ్యక్తం చేశారు. అత్యవసర సేవలతో పాటు అన్ని రకాల ఆపరేషన్లు, ప్రత్యేక వైద్య సేవలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్థానిక ప్రజలు తమ వైద్య అవసరాల కోసం పద్మజా హాస్పిటల్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా వైద్య సేవలందించిన పలువురు సిబ్బందిని సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. హరినాద్, అనస్థీషియా నిపుణుడు డా. హరికృష్ణ, ఓటీ టెక్నీషియన్ సునీత, నర్సింగ్ సిబ్బంది రేణుక, రాధ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆశీర్వాదం తీసుకున్న వలవల నాయుడు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, కేపిహెచ్బి ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వలవల నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన కూకట్‌పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, పార్టీ పట్ల నిబద్ధతతో, ప్రజాసేవలో తనదైన ముద్ర వేసిన వలవల నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజానికి, పార్టీకి ఆయన అందిస్తున్న సేవలు మరింత విస్తరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, పులి మురళి, పాతూరి గోపి, సాయి, గోపి, బాలాజీ, పంతులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నుమాయిష్‌లో ఫ్రీడమ్ ఆరోగ్యకర వంటనూనెల బహుమతుల సందడి




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఫ్రీడమ్ ఆరోగ్యకర వంటనూనెల తయారీ సంస్థ జెమినీ తినదగిన నూనెలు మరియు కొవ్వులు భారతదేశ పరిమిత సంస్థ, నాంపల్లిలో జరుగుతున్న ప్రతిష్టాత్మక నుమాయిష్ పారిశ్రామిక ప్రదర్శనలో ప్రత్యేక కార్యక్రమంతో కొనుగోలుదారులను ఆకట్టుకుంటోంది. ఖచ్చితమైన హామీ బహుమతులతో ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ స్టాల్ కుటుంబాలు, ముఖ్యంగా మహిళలను విశేషంగా ఆకర్షిస్తోంది. రోజువారీ భారతీయ వంటగదుల్లో బ్రాండ్‌కు ఉన్న విశ్వాసాన్ని ఈ స్పందన తెలియజేస్తోంది. ప్రదర్శనలో భాగంగా క్రికెట్ నేపథ్యంతో వినూత్న పాల్గొనిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ప్రతి ఫ్రీడమ్ నూనె ప్యాక్ కొనుగోలుపై సందర్శకులు ఆటలో పాల్గొని, సాధించిన పరుగుల ఆధారంగా తక్షణ బహుమతులు పొందుతున్నారు. రెండు పరుగులకు ఒక పెట్టె, నాలుగు పరుగులకు ఉక్కు గరిటె, ఆరు పరుగులకు నూరుపాయల కూపన్, ఆరు కంటే ఎక్కువ పరుగులకు రాగి సీసా అందిస్తున్నారు. అదనంగా వరుసగా మూడు సిక్సర్లు సాధించిన వారికి విద్యుత్ కెటిల్ గెలుచుకునే అవకాశాన్ని కల్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కొనుగోలును వినోదంతో మేళవించిన ఈ కార్యక్రమం ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా మారి, రోజంతా సందర్శకులతో కిక్కిరిసిపోతోంది. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, స్వచ్ఛత, పరిశుభ్రత, నాణ్యత పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఆధునిక తయారీ విధానాల ద్వారా ప్రతి చుక్క అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వినియోగదారులతో నేరుగా అనుసంధానం ఏర్పరచి నమ్మకాన్ని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## గోషామహల్ నూతన ఇన్‌స్పెక్టర్ బి. శ్రవన్‌కుమార్‌ను కలిసి సత్కరించిన వెస్ట్‌జోన్ పీస్ కమిటీ ప్రతినిధులు




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గోషామహల్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బి. శ్రవన్‌కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో వెస్ట్ జోన్ పీస్ కమిటీ ప్రతినిధులు జి. లక్ష్మణ్‌రావు,యూసుఫ్‌ఖాన్,ఠాకూర్ సురేందర్‌సింగ్,గౌస్‌ఖాన్‌లు మర్యాద పూర్వకంగాకల్సి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, శుభకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రంలో బిజెపి మరింత పటిష్టమవుతుంది

▶▶ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు ▶▶ ఎన్నికల కోడ్ ఉన్నా ఐఏఎస్ బదిలీలేమిటి ▶▶ రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకంత ఆరాటం ▶▶ కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ▶▶ రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి



హైదరాబాద్, మేజర్ న్యూస్: మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ బెదిరింపుల, తీవ్ర ఒత్తిళ్లకు గురిచేయడంతో నిన్న మక్తల్‌లో బిజెపి అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటనపై అధికార కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరు అత్యంత దుర్మార్గం. ఇది మక్తల్‌కే పరిమితం కాలేదు. తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఇదే విధానాన్ని అనుసరించిందని అన్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా బహిరంగంగా, పోలీసుల సమక్షంలోనే, పోలింగ్ బూత్‌ల లోపల మరియు బయటా విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ చేసింది. దీనిపై మేము పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ లేదా పోలీసుల నుంచి ఎలాంటి స్పందన లేదు. రాష్ట్రంలో స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఉన్నదా అనే అనుమానం కలుగుతోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ డబ్బు రాజకీయాలనే నమ్ముకుని ఎన్నికల్లో పాల్గొన్నాయి. ప్రజల్లో ప్రచారానికి వెళ్లినప్పుడు కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత, బీఆర్ఎస్‌పై ఆదరణ లేకపోవడం స్పష్టంగా కనిపించడంతో, చివరికి డబ్బు, దౌర్జన్యాల ఆధారంగా ఎన్నికలను ప్రభావితం చేయాలని ప్రయత్నించాయన్నారు. అయినప్పటికీ ఈ ఎన్నికల్లో బిజెపి మంచి ఫలితాలను సాధించబోతోంది. బిజెపి పట్ల ప్రజాస్పందన విశేషంగా లభించిందన్నారు. మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతున్న సమయంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా అనేక మంది ఐఏఎస్ అధికారులు, వివిధ శాఖల అధికారులను బదిలీ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించడం కూడా ఎన్నికల కమిషన్ విధివిధానాలను ఉల్లంఘించిన చర్యే. మున్సిపల్ హెడ్‌క్వార్టర్స్‌కు దూరంగా ఉన్న ప్రాంతాలను కూడా కార్పొరేషన్లలో కలిపారు. దీని వల్ల ఆ గ్రామాల పేద ప్రజలకు అన్యాయం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఉపాధి హామీ పథకం పేదలకు ఉపయోగపడుతోందన్నారు. అయితే ఈ విభజనతో వారు పలు సంక్షేమ పథకాల నుంచి దూరమయ్యే ప్రమాదం ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సమగ్ర ప్రణాళిక, ఆర్థిక వనరుల సమీకరణ లేకుండా అనేక గ్రామాలను కొత్త కార్పొరేషన్లలో చేర్చడం జరిగింది. జీహెచ్‌ఎంసీ కోర్ ఏరియాలోనే అనేక ప్రాంతాల్లో కనీస మౌలిక వసతులు లేవు. చిన్న వర్షం పడితే డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి, రోడ్లు వరద నీటితో మునిగిపోతున్నాయన్నారు.

జీహెచ్‌ఎంసీ విభజనపై ఎటువంటి అభిప్రాయ సేకరణ చేయకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. సెన్సస్‌కు సంబంధించిన నోటిఫికేషన్ వచ్చిన తర్వాత రెవెన్యూ గ్రామాలు, వార్డుల విభజన చేయకూడదని దేశవ్యాప్తంగా రాజ్యాంగబద్ధంగా నోటిఫికేషన్ ఇచ్చారు. జీహెచ్‌ఎంసీతో పాటు సైబరాబాద్, మల్కాజ్‌గిరి పేర్లతో కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, 300 వార్డులు, 60 సర్కిళ్లతో నగర పాలన పునర్వ్యవస్థీకరణ చేశారు. మజ్లిస్ పార్టీ ఒత్తిడి మేరకు, తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాజేంద్రనగర్, మహేశ్వరం వంటి ప్రాంతాల్లోని మజ్లిస్ ఆధిపత్యం కలిగిన ప్రాంతాలను కోర్ జీహెచ్‌ఎంసీలో చేర్చారు. ఇప్పటికే కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్న పరిస్థితిలో ఇది మరింత భారమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి జీహెచ్‌ఎంసీ పరిధి నుంచే సుమారు 70 శాతం ఆదాయం వస్తోంది. అయినప్పటికీ జీహెచ్‌ఎంసీ మరియు వాటర్ వర్క్స్ సంస్థలు ఆర్థిక సంక్షోభంలో ఉండడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికీ జీహెచ్‌ఎంసీ పరిధిలోని అనేక ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు పనిచేయడం లేదు, కనీస మౌలిక సదుపాయాలు లేవు. కార్పొరేటర్లు పాడైపోయిన స్ట్రీట్ లైట్స్ కోసం జీహెచ్‌ఎంసీని అడిగితే ఒక్కో కార్పొరేటర్‌కు వేలాది బల్బులు అవసరం కాగా.. కేవలం 50 లైట్లు మాత్రమే ఇస్తున్నారు. సరైన నిధులు కేటాయించకుండా, ఆర్థిక వనరులు లేకుండా ఇప్పుడు జీహెచ్‌ఎంసీ మూడు ముక్కలుగా అశాస్త్రీయ విభజన చేశారు.

మరోవైపు మూసీ ప్రక్షాళన చేస్తామని కాంగ్రెస్ చెబుతోంది. మేము కూడా మూసీ శుద్ధి కోరుకుంటున్నాం. కానీ మున్సిపాలిటీల్లో సరైన వసతులే లేవు, 50 శాతం సిబ్బంది కొరత ఉంది, సానిటేషన్ తూతూమంత్రంగా జరుగుతోంది. ఆదాయం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటోంది. ఆర్-ఆర్ ట్యాక్స్ వసూళ్లు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయన్నారు.

# కర్ణాటకలో డిజిటల్ విప్లవం

**- 55 డిజిటల్ యాక్సెస్ సెంటర్స్ ఏర్పాటు - జూమ్, డీఈఎఫ్ భాగస్వామ్యం**

హైదరాబాద్,మేజర్ న్యూస్: భారతదేశంలో డిజిటల్ వృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో జూమ్ కమ్యూనికేషన్స్, డిజిటల్ ఎంపవర్ మెంట్ ఫౌండేషన్ (డీఈఎఫ్)తో భాగస్వామ్యాన్ని విస్తరించింది.

ZOOM

ఇందులో భాగంగా కర్ణాటక వ్యాప్తంగా 55 కమ్యూనిటీ ఆధారిత డిజిటల్ యాక్సెస్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా 16,500 మందికి పైగా సూక్ష్మ పారిశ్రామికవేత్తలకు, 1.10 లక్షల మంది పౌరులకు డిజిటల్ నైపుణ్యాలు, ఈ-కామర్స్ మెళకువలు, ఏఐ ఆధారిత సాధనాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా డిజిటల్ ఎంపవర్‌మెంట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ ఒసామా మంజార్ జూమ్ సంస్థతో మా భాగస్వామ్యం భారతదేశంలోని డిజిటల్ అంతరాన్ని అట్టడుగు స్థాయి నుంచి తొలగించడమే కాకుండా, అత్యంత వెనుకబడిన వర్గాలలో 'డిజిటల్ డివిడెండ్' (డిజిటల్ ప్రయోజనాలు)కు అవకాశం కల్పిస్తుందన్నారు. సాంకేతికత వేగంగా మారుతున్న తరుణంలో ఎవరూ వెనుకబడి ఉండకూడదన్నారు. డీఈఎఫ్ క్షేత్రస్థాయి నెట్‌వర్క్‌ను, జూమ్ సాంకేతికత, వనరులతో కలపడం ద్వారా కమ్యూనిటీలు ఒకరితో ఒకరు అనుసంధానమై జీవనోపాధిని నిర్మించుకునేలా శక్తివంతం చేస్తున్నామన్నారు. భారతదేశంలో 'జూమ్ కేర్స్' చేపడుతున్న దాతృత్వ కార్యక్రమాల్లో భాగంగా ఈ కొత్త చొరవ కొనసాగుతోందన్నారు. జూమ్ ఇప్పటికే కింది సంస్థలతో కలిసి పని చేస్తోందన్నారు. హెడ్ హెల్డ్ హై ఫౌండేషన్,సైబర్ పీస్ ఫౌండేషన్, టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, ఉమెన్స్ కలెక్టివ్, గూంజ్, అంతేకాకుండా, ఏఐ రెడీనెస్, సామాజిక ప్రయోజనాల కోసం 2025 చివరలో జూమ్ సంస్థ 10 మిలియన్ డాలర్ల (మూడేళ్ల కాలపరిమితితో) భారీ పెట్టుబడిని ప్రకటించిందన్నారు.

# నెక్సస్ మాల్‌లో బేక్ కార్నివాల్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్: నెక్సస్ హైదరాబాద్ మాల్ ఆధ్వర్యంలో 'ది బిగ్ బేక్ కార్నివాల్' పేరుతో మూడు రోజులపాటు మిఠాయి మహోత్సవం నిర్వహిం చనున్నారు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమానికి నగర ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని నిర్వాహకులు కోరుతున్నారు. కుకట్‌పల్లి ప్రాంతంలో నిర్వహించనున్న ఈ వేడుక బేకింగ్ కళకు ప్రత్యేక వేదికగా నిలవనుంది.ఈ కార్నివాల్‌లో 15 మందికి పైగా ప్రముఖ బేకర్లు, ప్రతిభావంతులైన గృహ బేకర్లు, మాల్‌లోని ప్రసిద్ధ ఆహార బ్రాండ్లు పాల్గొననున్నాయి. వివిధ రకాల స్వీట్లు, కేకులు, చాక్లెట్ వంటకాలు, స్ట్రాబెర్రీ టార్ట్స్, మాకరోన్స్, బాదం బర్ఫీలు తదితర రుచికర పదార్థాలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. మధుర రుచుల సమాహారంగా ఈ వేడుక రూపుదిద్దుకోనుంది. సాధారణ డెజర్ట్ ప్రదర్శనతో మాత్రమే పరిమితం కాకుండా, ప్రత్యక్ష వినోద కార్యక్రమాలు, కేక్ కలపడం మరియు అలంకరణపై శిక్షణ శిబిరాలు, పలు సృజనాత్మక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. కుటుంబ సభ్యులు, పిల్లలు, యువతకు వినోదం మరియు నేర్చుకునే అవకాశం కలిసిన ప్రత్యేక అనుభవంగా ఈ కార్నివాల్ ఉండనుంది.ప్రముఖ బేకర్ల చేత రూపొందించబడిన భారీ కేక్ నిర్మాణం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ విశాలాకార కేక్ ప్రతిమ సందర్శకులకు ఫోటోలు దిగేందుకు అద్భుతమైన అవకాశాన్ని కల్పించనుంది. మిఠాయి రుచులతో పాటు సృజనాత్మకత, వినోదం కలిసిన ఈ వేడుక నగర ప్రజలకు చిరస్మరణీయ అనుభూతిని అందించనుందని నిర్వాహకులు తెలిపారు.నగరంలో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు పెరుగుతున్న నేపథ్యంలో, 'ది బిగ్ బేక్ కార్నివాల్' బేకింగ్ రంగానికి కొత్త ఉత్సాహాన్ని తెస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. మధుర వాతావరణంలో కుటుంబ సమేతంగా గడపాలనుకునే వారికి ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు.

## మహిళా ఉద్యోగులకు పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం అమలు-జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహిళా ఉద్యోగిణులు పనిచేస్తున్న ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2013ను జిల్లా కలెక్టర్ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయాలని సూచించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చట్టం ప్రకారం,పది మంది లేదా అంతకంటే ఏక్కువ మంది ఉద్యోగులు ఉన్న ప్రతి కార్యాలయంలో లైంగిక వేధింపుల ఫిర్యాదులను పరిష్కరించడానికి ఒక అంతర్గత కమిటీ కింద తెలిపిన సభ్యులతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటీలో ప్రిసైండింగ్ ఆఫీసర్,సంస్థ సీనియర్ మహిళా ఉద్యోగి ఉంటారని,ఇద్దరు అంతర్గత సభ్యులు మహిళల హక్కులు ,జెండర్ సెన్సిటైజేషనుకట్టుబడి ఉన్న ఉద్యోగులు ఉంటారని ఆయన చెప్పారు. లీగల్ కౌన్సిలర్‌గా మహిళల సంబంధిత చట్టాల్లో అనుభవం ఉన్న న్యాయవాది పనిచేస్తారని,బాహ్య సభ్యులుగా మహిళా సంక్షేమంపై పనిచేస్తున్న గుర్తింపు పొందిన ఎన్.జి.ఓ. నుంచి ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. కార్యాలయాలు,లేదా పరిపాలన విభాగాలు వేర్వేరు ప్రదేశాల్లో లేదా డివిజనల్,ఉప డివిజన్ స్థాయిలో ఉన్న చోట,అంతర్గత కమిటీలు అన్ని పరిపాలన విభాగాల్లో,కార్యాలయాల్లో ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. బాధిత మహిళా కార్యాలయాల్లో లైంగిక వేధింపుల గురించి వ్రాతపూర్వకంగా అంతర్గత కమిటీకి ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యాలయంలో సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించడం, అంతర్గత కమిటి నిర్మాణ వివరాలతోపాటు లైంగిక వేధింపుల జరిమానా పరిణామాలతోకూడిన బోర్డును ప్రదర్శించడం, ఉద్యోగినులను చట్ట నిబంధనలపై అవగాహన కల్పించడం,అంతర్గత కమిటీ సభ్యులకు సూచించిన విధంగా ఓరియంటేషన్ కార్యక్రమాలను, వర్క్ షాప్లను,అవగాహన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి క్యాలెండర్ సంవత్సరంలో అంతర్గత కమిటీ వార్షిక నివేదికను తయారుచేసి, జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని, చట్టంలోని నిబంధనలను పాటించకపోతే యాజమానికి రూ.50వేలవరకు జరిమానా విధించబడుతుందన్నారు. పైన పేర్కొన్నవన్ని నిర్ధారిం చడానికి, మహిళా,శిశు సంక్షేమ శాఖతోకల్సి హైదరాబాద్ స్థానిక కమిటీ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, సంస్థలు, ప్రైవేట్ కార్యాలయాలను సందర్శించి, వారి పరిశీలనను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తుందన్నారు.